

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 7 జనవరి 2026 19 పేజీలు


# కబ్జాదారుల కోరల్లో ఎస్సారెస్పీ భూములు






సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో

- నిర్లక్ష్యంతో కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తి ప్రమాదంలో
- నిర్భయంగా కబ్జాదారులు ఇళ్ల నిర్మాణం
- కళ్ల ఎదుటే అక్రమాలు జరుగుతున్నా ఎస్సారెస్పీ అధికారుల స్పందన శూన్యం
- కోట్ల రూపాయల ప్రభుత్వ భూములు కబ్జా అయినా చర్యలు లేవు
- ఇప్పటివరకు ఎస్సారెస్పీ భూములకు మ్యాపింగ్, హద్దుల నిర్ణయం జరగలేదు
- అధికారుల నిర్లక్ష్యమే కబ్జాదారులకు వరంగా మారిందన్న ఆరోపణలు
- వెంటనే సర్వే చేసి అక్రమ నిర్మాణాలు తొలగించాలని ప్రజల డిమాండ్

2లో

## టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కవ్వంపల్లి సత్యనారాయణ నియామకం

సూర్య కరీంనగర్ ప్రతినిధి



టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను నియమిస్తూ ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. దళితుల సంక్షమం, పార్టీ బలోపేతం దిశగా ఆయన సేవలు మరింత విస్తృతంగా ఉపయోగపడతాయని కాంగ్రెస్ అధిష్టానం విశ్వాసం వ్యక్తం చేసింది. ఈ నియామకంతో కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## బదిలీ లేని ప్రభుత్వ అధికారులు

- బదిలీలు చేయాలంటున్న స్థానిక ప్రజలు

సూర్య,ముస్తాబాద్

(వివరాలు లోపలి పేజీల్లో)

## కళ తప్పిన పల్లె ప్రకృతి వనాలు

- నాడు కళకళ నేడు విలవిల...

సూర్య వీర్నపల్లి

(వివరాలు లోపలి పేజీల్లో)

### దేశ భవిష్యత్తును నిర్మించే మౌన కర్మాగారం

## సరస్వతి శిశు మందిర్




- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- సంస్కారం, క్రమశిక్షణ, దేశభక్తి శిశు మందిర్‌లోనే నేర్చుకున్నా
- 'ఖేల్ ఖుద్ధ కార్యక్రమాన్ని ప్రారంభించిన బండి సంజయ్

2లో

సూర్య కరీంనగర్ ప్రతినిధి



### కలెక్టర్‌రా ...మజాకా...

## నిల్చుండి అక్రమ కట్టడాలు కూల్చి వేయించాడు

- సింగరేణి తీసుకునే భూమిలో భారీగా వెలసిన అక్రమ కట్టడాలు
- సిద్ధిపల్లె ఆర్ అండ్ బి రోడ్డు పై రెండు గంటలు రాస్తారోకో
- భారీగా పోలీసుల మోహరింపు...

2లో

సూర్య, సెంటినరీ కాలనీ





# కబ్జాదారుల కోరల్లో ఎస్సారెస్పీ భూములు

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల పరిధిలోని ఎస్సారెస్పీ (శ్రీరాంసాగర్ ప్రాజెక్టు) భూములు కబ్జాదారుల కోరల్లో చిక్కుకుని తీవ్ర ప్రమాదంలో పడుతున్నాయి. మానేరు దిగువన మానేరు రిజర్వాయర్ ఏర్పాటుకు ప్రభుత్వం గతంలో రైతుల నుంచి సేకరించిన భూములు ప్రస్తుతం ఎస్సారెస్పీ పరిధిలో ఉన్నాయి. ఈ భూముల్లో ప్రభుత్వ ఉద్యోగుల కోసం క్వార్టర్లు నిర్మించగా, వాటి చుట్టూ కొంతమేర ఖాళీ స్థలం మిగిలింది.కాలక్రమేణా నగర విస్తరణతో ఈ భూముల విలువ కోట్ల రూపాయలకు చేరుకోవడంతో, అక్రమార్కులు ఎస్సారెస్పీ భూములపై కన్నేశారు. ప్రభుత్వానికి చెందిన భూములనే తమవిగా భావిస్తూ, నిర్భయంగా ఇళ్లు, శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నారు. కళ్ళ ఎదుటే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా, సంబంధిత ఎస్సారెస్పీ అధికారులు మాత్రం చర్యలు తీసుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.ప్రభుత్వ అవసరాల కోసం భూములు లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితిలో, అదే ప్రభుత్వ భూములు కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లడం విడ్డూరంగా ఉంది. కోట్ల విలువైన ఎస్సారెస్పీ భూములు అక్రమంగా ఆక్రమించ బడుతున్నా, అధికారుల నుంచి కనీస హెచ్చరి కలు కూడా కనిపించకపోవడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది. ఇంతవరకు ఎస్సారెస్పీ పరిధిలోని భూములకు స్పష్టమైన మ్యాపింగ్ చేయకపోవడం, హద్దులు నిర్ణయించ కపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తోంది. భూముల సరిహద్దులు స్పష్టంగా లేకపోవడమే కబ్జాదారులకు అవకాశం కల్పిస్తు న్నదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు మేల్కొని ఎస్సారెస్పీ భూములపై సమగ్ర సర్వే, మ్యాపింగ్ నిర్వహిం చాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించి, ప్రభుత్వ, ఎస్సారెస్పీకి చెందిన విలువైన భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులదేనని వారు స్పష్టం చేస్తున్నారు. చర్యలు ఆలస్యం అయితే భవిష్యత్తులో ప్రభుత్వానికి తీరని నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# దేశ భవిష్యత్తును నిర్మించే మౌన కర్మాగారం సరస్వతి శిశు మందిర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

దేశ భవిష్యత్తును మౌనంగా నిర్మించే కర్మాగారం సరస్వతి శిశు మందిర్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. నవ భారతాన్ని నిర్మించే శిల్పులు శిశు మందిర్ గురువులని కొనియాడారు. కరీంనగర్ హౌజింగ్ బోర్డు కాలనీలోని సరస్వతి శిశు మందిర్‌లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న 'ఖేల్ ఖుద్ద్ క్రీడా కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. అఖండ జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభించిన ఆయన, విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడి ఉత్సాహం నింపారు.శిశు మందిర్ అంటే కేవలం భవనం కాదని, దేశ భవిష్యత్తును నిర్మించే విద్యా ఉద్యమమని బండి సంజయ్ అన్నారు. ఇక్కడ సంస్కారం, క్రమశిక్షణ, దేశభక్తి వంటి విలువలు చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో నాటుతారని తెలిపారు.



సంస్కారం ం సైన్స్ ం స్పోర్ట్స్ సమ్మేళనమే శిశు మందిర్ విద్యా విధానం అని పేర్కొన్నారు. తాను కూడా ఇదే శిశు మందిర్‌లో చదువుకుని ఈ స్థాయికి చేరుకున్నానని గర్వంగా తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలన్నింటికీ పక్కా భవనాలు నిర్మించడంతో పాటు, ల్యాప్‌టాప్‌లు, ఇతర మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. శిశు మందిర్‌లలో చదువుతున్న 9, 10వ తరగతి విద్యార్థులందరికీ సైకిళ్లు అందిస్తామని ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వ్యవస్థ నిర్వీర్యమవుతోందని విమర్శించిన ఆయన, విద్యార్థులకు భరోసా కార్డు, యువతకు స్కూటీ, ఎస్సీఉఎస్టీ విద్యార్థులకు ఆర్థిక సహాయం వంటి హామీలు అమలుకావడం లేదని ఆరోపించారు. ప్రభుత్వంపై ఆధారపడకుండా పిల్లల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తున్న సంస్థ సరస్వతి శిశు మందిర్ అని తెలిపారు. శిశు మందిర్ గురువులు జీతాల కోసం పనిచేసే ఉద్యోగులు కాదని, దేశ భవిష్యత్తును మలిచే సాధకులని బండి సంజయ్ కొనియాడారు. శిశు మందిర్‌లో చదువుకున్న విద్యార్థులు దేశ సేవకులుగా ఎదగాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి ముందుకు సాగాలని కోరారు.

# కలెక్టరా ...మజాకా...నిల్చుండి అక్రమ కట్టడాలు కూల్చి వేయించాడు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి ఆర్జీ-3 యాజమాన్యం ఓసీపీ-2 విస్తరణ ప్రాజెక్ట్ కొరకు తీసుకుంటున్న సిద్ధిపల్లె గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం ప్రాంతంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వాహనం వచ్చి ఆగింది. వెంటనే కలెక్టర్ తన సిబ్బందితో పాటు దిగాడు. వెనువెంటనే ఆయన పర్యవేక్షణలో అక్కడ నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను జెసిబి లతో కూల్చివేశారు. ఇది ఈ రోజు జరిగిన సంఘటన. ఇక పూర్తి వివరాల్లోకి వెళ్తితే సింగరేణి యాజమాన్యం ఓసీపీ-2 విస్తరణ ప్రాజెక్ట్ కొరకు రాజాపూర్ గ్రామం తో పాటు ఆదివారంపేట, రామయ్యపల్లి, సిద్ధిపల్లి రెవెన్యూ విలేజ్ ప్రాంతంలో సుమారు 444 ఎకరాల వ్యవసాయ భూమి తీసుకోవడానికి జిల్లా కలెక్టర్ కు సింగరేణి యాజమాన్యం ర్విషన్ ఇచ్చింది. దీనితో ఈ ప్రాంతంలో ఒకేసారి భారీగా అక్రమ గృహాలు, కోళ్ల ఫారాలు, చెరువులు, కుంటలు, బోర్లు తో పాటు అనేక కట్టడాలు భారీగా వెలుస్తున్నాయి. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఈ ప్రాంతంలో అక్రమ కట్టడాలు నిర్మించవద్దని అనేక మార్లు ఈ ప్రాంతంలో పర్యటించడం ప్రాంత ప్రజలకు తెలియజేయడం జరిగింది. దీనితో పాటు గ్రామ పంచాయతీ అనుమతి ఉన్న గృహాలకు, బోర్లకు, వ్యవసాయ బావులకు, ఇతర కట్టడాలకు మాత్రమే నష్టపరిహారం చెల్లిస్తానని ఆయన సూచించారు. అయినప్పటికీ ఈ ప్రాంతంలో పెద్ద క్రేన్ ల ద్వారా వ్యవసాయ బావులు, కుంటలు, చెరువులు తవ్విస్తుండగా పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. ఇక



అక్రమ కట్టడాలకు అంతే లేకుండా పోయింది. బాపు, చిన్నబాపు, పెద్దబాపు, కొడుకులు, కోడళ్ళు, మనువళ్లు, మనవరాళ్లతో పాటు ఎంత మంది చుట్టాలు ఉంటే అంత మంది పేరుతో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కొరకు ఈ అక్రమ కట్టడాలు వెలుసుతున్నాయని రెవెన్యూ అధికారులు భావిస్తున్నారు. గత కొన్ని రోజుల క్రితం పెద్దపల్లి డీపీవో వీర బుచ్చయ్య కూడా కలెక్టర్ ఆదేశాలతో సుమారు 500 మంది పోలీసులతో రాజాపూర్ గ్రామంలో పర్యటించి అక్రమ కట్టడాలు కూల్చివేసేందుకు నిర్ణయం తీసుకోగా ఆ గ్రామ పెద్దల మాటలతో వెనుదిరిగి పోయారు. ఇంటి నెంబర్ లు ఇవ్వవద్దని, విద్యుత్ మీటర్లు, కనెక్షన్ లు ఇవ్వవద్దని కలెక్టర్ ప్రత్యేక జీవో జారీ చేశారు. దీనికి తోడు సింగరేణి ప్రభావిత ప్రాంతమైన ఈ ప్రాంతంలో ఐదు కిలోమీటర్ల దూరం లోపు ఎలాంటి కట్టడాలు నిర్మించవద్దని, అలా నిర్మిస్తే అక్రమ కట్టడాలుగా భావిస్తామని గతంలో కలెక్టర్ ప్రత్యేక జీవో జారీ చేశారు. ఇక ఈ ప్రాంతంలో కలెక్టర్ మాటలు ధిక్కరించి అక్రమ కట్టడాలు నిర్మించడం తో ఆయన పవర్ చూపించారు. సిద్ధిపల్లె ప్రాంతంలో 38 అసలు గృహాలు ఉండగా సింగరేణి భూమి తీసుకుంటామని ర్విషన్ ఇవ్వడంతో ఏకంగా సుమారు 180 కట్టడాలు పెరిగాయి. ఇక ప్రస్తుతం సుమారు 500 అక్రమ కట్టడాలు వెలిసినట్లు అధికారులు గుర్తించారు. ఇక అసలు విషయానికి వెళ్తితే ఏకంగా సుమారు 50 కోట్ల పారలు నిర్మించగా అందులో ఒక కోడి కూడా లేదని అధికారులు గుర్తించారు. ఇది నష్టపరిహారం కాజేయడానికే అనుమతులు లేకుండా ఒక ప్రణాళిక ప్రకారం చేశారని కలెక్టర్ గుర్తించారు. అదే విధంగా ఒక ముఠా గతంలో మాదిరిగా పెద్దంపేట, మంగళపల్లె, రాజాపూర్, లద్నాపూర్ గ్రామాల్లో నష్టపరిహారం పొంది తిరిగి ఇక్కడ అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నట్లు కలెక్టర్ గుర్తించారు. వెంటనే ఈ ప్రాంతంలో సోమవారం జెసిబి ల ద్వారా 8 కట్టడాలను కూల్చి వేశారు. దీంతో ఈ ప్రాంత గ్రామస్థులు తమకు తెలియకుండా తమ కట్టడాలను కూల్చివేశారని నిరసిస్తూ పెద్దపల్లి-మంథని ఆర్ అండ్ బి రోడ్డు పై సుమారు రెండు గంటల పది నిమిషాల పాటు రాస్తారోకో చేసి అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నష్టపోయిన బాధితులు మాట్లాడుతూ తమ గ్రామంలో తాము గృహాలు నిర్మించుకుంటున్నామని అన్నారు. గ్రామస్తుల ఆందోళన తో గోదావరిఖని ఏసిపి మడత రమేష్, సిఐలు ఇంద్రసేనా రెడ్డి, రాజు, ఎస్ఐలు కొట్టే ప్రసాద్, టి.శ్రీనివాస్, రమేష్, రవికుమార్, పురుషోత్తమ దివ్య తో పాటు భారీగా పోలీసులు మోహరించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ పార్నంది సుమన్, సింగరేణి ఎస్టేట్ మేనేజర్ కలవేన ఐలయ్య, సివిల్ డిజిఎం బి.రాజేంద్ర ప్రసాద్ ఉన్నారు.

## హుజురాబాద్ మున్సిపాలిటీ లో కాంగ్రెస్ దే విజయం

**- కాంగ్రెస్ ఇంచార్జి వి. ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని అనేక ప్రజల సమస్యలను కాంగ్రెస్ పార్టీ పరిష్కరించినందున రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం మనదేనని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ, వాటి అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని, దానికి అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేయాలన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మున్సిపాలిటీలకు 15 కోట్లు కేటాయించగా దాంట్లో హుజురాబాద్, జమ్మికుంట ఉండడం, రెండు మున్సిపాలిటీలకు కలిపి 30 కోట్లు ఇవ్వడం హర్షణీయమని, ఆ నిధుల్లో భాగంగా పట్టణంలో ఉన్న అనేక సమస్యలకు మాస్టర్ ప్లాన్ రూపొందించామని తెలిపారు. హుజురాబాద్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి 15 లక్షల నిధుల కేటాయింపు లాంటి పనులు శరవేగంగా పూర్తి చేశామని తెలిపారు.బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ఆర్భాటం ఎక్కువ... అభివృద్ధి తక్కువ అని. ఈ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు ప్రజలు ఓట్లు వేయరని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురుతుంది

**- గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య, హుజురాబాద్**



త్వరలో జరగబోయే హుజు రాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అత్యధిక స్థానాలు గెలుచుకొని చైర్మన్ పీఠంపై కూర్చోవడం ద్వారా మున్సిపల్ పై బిజెపి జెండా ఎగురుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి నాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి శక్తి చాటి చెప్పాలని, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలను కైవసం చేసుకుని కాషాయ జెండా ఎగరవేయడానికి బిజెపి శ్రేణులంతా తగిన కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ మున్సిపాలిటీల అభివృద్ధిపై తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరించాయన్నారు. రోజురోజుకి మున్సిపాలిటీల పరిధి విస్తరిస్తున్న... సరైన మౌలిక వసతులు కల్పించలేని పరిస్థితులలో దుర్భర స్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లయిన మున్సిపాలిటీల అభివృద్ధి కోసం చేసిందేమీ లేదని, ఇప్పటి వరకు ఒక్క రూపాయి అభివృద్ధి పనులు చేపట్టిన దాఖలాలు లేవని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చిందని, నేడు కూడా అడ్డదారుల్లో అధికారం పొందడానికి అనేక ప్రయత్నాలు మొదలుపెట్టిందన్నారు. పట్టణ ఓటర్లు కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను ఆశీర్వదించి అవకాశం కల్పిస్తే కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సహాయ, సహకారాలతో హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలను అభివృద్ధి పథంలోకి తీసుకురావడానికి, పట్టణ ముఖచిత్రాన్ని మార్చడానికి తగిన కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, నాయకులు పుప్పాల రఘు, ఆకుల రాజేందర్, తుర్పాటి రాజు, కొలగాని రాజు, ర్యాకం శ్రీనివాస్, రమణారెడ్డి, దేంచనాల శ్రీనివాస్, మోడపు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## బండపల్లిలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

**సూర్య, చందుర్తి**

చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన ఎటువంటి అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు చందుర్తి ఎస్ఐ జె. రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత రెవెన్యూ అధికారులకు పంపనున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





సూర్య నేటి దినపత్రిక

www.suryaa.com

జగిత్యాల

బుధవారం 7 జనవరి 2026 4


# నోడల్ అధికారులు విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాలోని 5 మున్సిపల్ పరిధిలో ఎన్నికల నిర్వహణ కొరకు భాగంగా నోడల్ అధికారులకు కేటాయించిన విధులను సమర్ధ వంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ తో కలిసి రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని జగిత్యాల, కోరు ట్ల, మెట్ పల్లి, ధర్మపురి, రాయికల్ మున్సిపల్ ఎన్నికల్లో నోడల్ అధికారుకు కేటాయించిన ఆయా విధులను సమర్థవంతంగా నిర్వహిం చాలని తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌ను నామినేషన్ కేంద్రాలను మున్సిపల్ కమిషనర్లు ప్రత్యక్షంగా సందర్శించాలి. పోలింగ్ సిబ్బంది ఆర్వో ల నియామకం, శిక్షణ అందించడం డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్‌ల ఏర్పాటు, కౌంటింగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ స్టేషన్‌ల వద్ద మౌళిక వసతులు, భద్రతా ఏర్పాట్లు, ఎన్నికల కోడ్ అమలు, ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిం చాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాల ఏర్పాటు చేయాలని తెలి పారు. 5 మున్సిపాలిటీలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు ఆయా మున్సిపాలిటీలను సందర్శిం చి ఏర్పాట్లపై మున్సిపల్ కమిషనర్లతో చర్చించి, తగు సూచనలు అందించి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి. అలాగే ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముంద స్తు చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాలను కచ్చితంగా అమలు చేసి ఎన్నికలను విజయ వంతం చేయాలని అధికారులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, జిల్లా నోడల్ అధికా రులు, మున్సిపల్ కమిషనర్‌లు పాల్గొన్నారు.

# పకృతి వ్యవసాయంలో శిక్షణ పొందిన 40మందికి సర్టిఫైట్లు అందజేత

## - అధిక దిగుబడులు సాధించాలన్న జిల్లా వ్యవసాయ అధికారి వి భాస్కర్

**సూర్య మేడిపల్లి**



జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని రైతు వేదికలో 5రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న కృషి సఖిలకు జిల్లా వ్యవసాయ అధికారి వి భాస్కర్ చేతుల మీదుగా సర్టిఫైట్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి వి భాస్క ర్ మాట్లాడుతూ ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్ర మంలో 40మంది కృషి సఖీలు శిక్షణ తీసుకో వడం జరిగిందన్నారు. ఈ శిక్షణ అనంతరం వీరు గ్రామాలలో పకృతి వ్యవసాయం పైన 2500 మంది రైతులతో ప్రకృతి వ్యవసాయం పైన లోకల్ నేచురల్ ఫామింగ్ ఇన్స్టిట్యూషన్ జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థతో కలిసి పని చేయడం జరుగుతుందన్నారు. అలాగే డిఎన్ఓ డిస్టిక్ నేచురల్ ఫామింగ్ నోడల్ ఆఫీసర్ శ్రీని వాస్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని, ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో వారికి కాషాయాలు నేల యొక్క తేమనే విధంగా పెంపొందించడం, అలాగే మట్టి నాణ్యత పరీక్షల గురించి మరియు ప్రకృతి వ్యవసాయం వలన కలిగే ప్రయోజనాలను కృషిసకీలకు మాస్టర్ రిసోర్స్ పర్సన్స్ ఏ సుధీర్, గారేపల్లి శ్రీకాంత్ వీరితోపాటు సంపత్, శ్రీనివాస్ అలాగే వీళ్లకు క్షత్ర పర్యటనలో సురభి గోషాలలో దశపర్ణికషాయము బీజమృతము జీవామృతం ఘనజీవామృతముల తయారీ విధానాలను చూపించడం జరిగినదన్నారు. అలాగే నరేష్ గౌడ్ అనే రైతు పకృతి వ్యవసాయం ద్వారా మల్టీ లేయర్ క్రాపింగ్ ద్వారా తక్కువ భూమిలో రైతులకు రెట్టింపు ఆదాయాన్ని ఏ విధంగా పండించడం తెలియజేయడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ ఆఫీసర్ ఎస్ శ్రీని వాస్, మేడిపల్లి ఏవో శాషెద్ అలీ, జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ సీఈవో పెండ్లి సంపత్ కుమార్, మాస్టర్ ట్రైనర్స్ 40మంది కృషిసఖీలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో మహిళా కాంగ్రెస్ కీలకపాత్ర పోషించాలి

## - జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మ దేవేందర్ రెడ్డి

**సూర్య జగిత్యాల అర్బన్**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జిల్లాలో మహిళా కాంగ్రెస్ ముఖ్య పాత్ర పోషించాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు, చైర్మన్ పీఠం కైవసమే లక్ష్యంగా ప్రతి మున్సిపాలిటీలో ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మ దేవేందర్ రెడ్డి మహిళా కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్ లో జిల్లా మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశం కు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బమ్మ గారు హాజరై, జిల్లలో మహిళా కాంగ్రెస్ కార్య క్రమల పనితీరు, భవిష్యత్ కార్యాచరణ, మున్సి పల్ ఎన్నికల్లో మహిళా కాంగ్రెస్ పాత్ర, సానిటరీ న్యాప్ కిన్స్ పంపిణి, బూత్ లెవల్ నుండి మహిళా కాంగ్రెస్ బలోపేతం తదితర అంశాలపై సమావేశం లో చర్చించగా, అధ్యక్షురాలు విజయ లక్ష్మ నివేదిక సమర్పించి, వివరించారు. అనం తరం విజయలక్ష్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ జగి త్యాల జిల్లాలో క్షత్రస్థాయిలో జిల్లా వ్యాప్తంగా లక్ష్యం మేరకు మహిళలు, యువతులకు ప్రియ దర్శిని ఉడాన్ పథకంలో భాగంగా సానిటరీ న్యాప్ కిన్స్ పంపిణి చేయడంతో పాటు మహిళా ఆరోగ్యం, మహిళలకు ప్రభుత్వం చేస్తున్న సంక్ష మ, అభివృద్ధి కార్యక్రమలను సైతం వివరించమ ని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నాగరా మోగే పరిస్థితి లో ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా జగిత్యాల జిల్లాలో మహిళా కార్యాచరణ సిద్ధం చేసి, ప్రణాళికతో ముందుకు సాగే ప్రయత్నం చేస్తున్నామని తెలి పారు. జగిత్యాల జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు, ప్రతి మున్సిపల్‌లో చైర్మన్ పీఠం కైవసమే లక్ష్యంగా సమిష్టిగా ముందుకు వెళ్తామన్నారు. ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షమం, అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశ పెడుతుందని, మహిళా అభ్యున్నతి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుం దన్నారు. ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బమ్మ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మ దేవేందర్ రెడ్డి, జగిత్యాల పట్టణ ప్రెసిడెంట్, పిప్పరి అనిత, కోరుట్ల టౌన్ ప్రెసిడెంట్ కవిత, మెట్ పెల్లి టౌన్ ప్రెసిడెంట్ హరిత, అల్లాల సరిత, పద్మ సింగరావ్, తాటిపర్తి హరిత రెడ్డి, చరిష్మా రెడ్డి, వల్లెపు రేణుక, రూప తదితరులు ఉన్నారు.




# అమ్మకు అక్షర మాల కార్యక్రమం నిర్వహణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



స్వయం సహాయక మహిళా సంఘం సభ్యులకు చదవ డం, వ్రాయడం నేర్చుకొనుటకు రూపొందించిన "అమ్మకు అక్షర మాల" కార్యక్రమం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం జగిత్యాల పట్టణములో నిర్వహించడం జరిగింది. కార్యక్రమములో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్ పాల్గొని మాట్లాడుతూ మహిళా సంఘము సభ్యులందరు తప్పనిసరిగా వ్రాయడం, చదువడం నేర్చుకోవా లని తెలిపారు. కార్యక్రమంలో మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్, డి ఎం సి సునీత, టీఎంసీ రజిత, సి వోలు రాధా గంగారాని శరణ్య సి ఆర్ పిలు మాధవి లత స్రవంతి జగిత్యాల పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నాగలక్ష్మ, పట్టణంలోని మహిళా సమాఖ్యల ప్రతినిధులు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాశన, అక్షరాభ్యాసం

**సూర్య మల్లాపూర్**



మండలంలోని కుస్తాపూర్ గ్రామం లో అంగన్వాడీ కేంద్రంలో మంగళ వారం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జెల్ల రాజేశ్వర్ మాట్లాడుతూ.. చిన్నారుల ఆరోగ్యక రమైన ఎదుగుదలకు అంగన్‌వాడీ కేంద్రంలో అందిస్తున్న పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సలహా సూచనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సర్రిల మహిపాల్, కార్యదర్శి గోరుమంతుల మురళి, ఏఎన్ఎం భాగ్య, వార్డ్ సభ్యులు చిన్న ముత్తన్న, వరలక్ష్మ, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# దొంగలమర్రి స్టేజి వద్ద బస్సులు ఆపాలి

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండలంలోని దొంగలమర్రి స్టేజి వద్ద ఆర్టీసీ బస్సులు ఆగకుండా వెళ్లిపోతుండటంతో జేఎన్టీ యూ విద్యార్థులు, ప్రయాణికులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యార్థి సంఘం నాయకుడు, న్యాయవాది ఎండీ అక్బర్ అన్నా రు. స్టాప్ ఉన్నప్పటికీ కొందరు డ్రైవర్లు బస్సులు ఆప కపోవడంతో ప్రయాణికులు ప్రమాదకరంగా రోడ్డుపై నిలబడి ఎదురు చూడాల్సి వస్తోందని, దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థాని కులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దొంగలమర్రి స్టేజి వద్ద తప్పనిసరిగా బస్సులు ఆగేలా ఆర్టీసీ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యా ర్థులు, ప్రయాణికులు డిమాండ్ చేశారు.

# స్లేట్ హైస్కూల్లో రోడ్డు భద్రతపై వ్యాసరచన పోటీలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రం లోని స్లేట్ హైస్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం రోడ్డు భద్రత నియ మాలపై వ్యాసరచన పోటీలు నిర్వ హించారు. జగిత్యాల ఆర్టీవో రోడ్డు భద్రత నియమాలు పాటించాలని హెల్మెట్ ధరించడం, జీబ్రా క్రాసింగ్ నియమా లను ఫాలో అవ్వడం, అధిక వేగంతో దూసుల్లడం లాంటివి చేయవద్దని తెలిపారు. విద్యార్థిని, విద్యా ర్థులకు భద్రత నియమాలపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రమీల, అసిస్టెంట్ వెహికల్ మోటార్ ఇన్స్పెక్టర్ రియాజ్, పోలీస్ అధికారులు పాఠశాల కరస్పాండెంట్ జగన్మోహన్ రెడ్డి, డైరెక్టర్లు తిరుపతి రెడ్డి, రాజ్యలక్ష్మ రెడ్డి, ప్రిన్సిపల్ స్వప్న, ఇన్చార్జి మల్లికార్జున్ పాల్గొన్నారు.

# రామగుండంను మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దండి

## - మెడికల్ కళాశాలలో మరిన్ని సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించండి
## - శాసనసభలో ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు నిత్యం ఏదో ఒక జబ్బుతో బాధపడుతూ ఉంటారని, వారికి మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు ఈ ప్రాంతాన్ని మెడికల్ హబ్ గా తీర్చిదిద్ది పూర్తిస్థాయిలో ఇక్కడి ప్రజలకు వైద్యం అందించాలని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజల ఆరోగ్య పరిస్థితులపై ప్రభుత్వానికి వివరించారు. రామగుండం అంటే అతిపెద్ద కార్మిక క్షేత్రం అని, ఇక్కడి ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సదుపాయాలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది అని గుర్తు చేశారు. 3 లక్షల జనాభా ఉన్న కోల్ బెల్ట్ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సరిపోవడం, రూ. 140 కోట్ల వ్యయంతో కొత్తగా నిర్మిస్తున్న ఆసుపత్రి పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.



అదే విధంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూడాలని, ప్రతిరోజు 2వేల వరకు అవుట్ పేషెంట్లు వస్తూ ఉంటారని, వీరికి సరిపడా మందులు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించాలని కోరారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అధిక కాలుష్యం కారణంగా గుండెపోటు మరణాలు ఎక్కువగా సంభవించడం జరుగుతుందని, వాటిని నివారించేందుకు అధునాతన వైద్య సేవలను ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందించాలని ముఖ్యమంత్రిని కోరారు కోరారు. సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సిమ్స్) మెడికల్ కళాశాల ఏర్పాటుకు సింగరేణి సంస్థ సహకరించినప్పటికీ, ఇంకా మరిన్ని సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని వాటికోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రభుత్వాన్ని కోరారు.

# జిల్లా ఫోటోగ్రాఫర్స్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పెద్దపల్లి పట్టణంలోని జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు హాజరై టాస్ వేసి టోర్నమెంటును అధికారికంగా ప్రారంభించారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి మొత్తం 13 జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నట్లు నిర్వాహకులు, ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ తెలిపారు. మొదటిరోజు కమాన్‌పూర్ జట్టుపై మంథని జట్టు, గోదావరిఖని జట్టుపై ధర్మారం జట్టు, 8వ కాలనీ జట్టుపై సుల్తానాబాద్ జట్టు విజయం సాధించాయి. మంగళవారం జరిగిన మ్యాచ్ లో రామగుండం జట్టుపై పెద్దపల్లి, ఓదెల జట్టుపై ఎలిగేడు, కాల్వ శ్రీరాంపూర్ జట్టుపై ముత్తారం విజయం సాధించాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడితో ఉండే ఫోటోగ్రాఫర్ల మధ్య స్నేహభావాన్ని పెంపొందించడానికి మానసిక ఉల్లాసం కోసం ఈ క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మ్యాచ్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ప్రైజ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్ గౌడ్, జిల్లా ముఖ్య సలహాదారులు లగిశెట్టి చంద్రమౌళి, కట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇర్ఫాన్, జిల్లా కోశాధికారి అల్లం సతీష్, పెద్దపల్లి మండల అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్ తో పాటు ఆర్గనైజర్లు, పలు మండలాల అధ్యక్షులు, క్రీడాకారులు, ఫోటో, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.



# డబ్బులు ఇవ్వకుండానే బెదిరించి భూమి రిజిస్ట్రేషన్

## - మా భూమి మాకు ఇప్పించాలని బాధితుల ఆవేదన

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తన మానసిక పరిస్థితిని ఆసరాగా తీసుకొని రూ.కోట్లు విలువ చేసే భూమిని డబ్బులు చెల్లించకుండా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తుల నుండి భూమిని ఇప్పించి న్యాయం చేయాలని బాధితులు మీడియా ముందు గోడు వెళ్ళబోసుకున్నారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామానికి చెందిన రాజు శంకరయ్య అతని కుమారుడు సతీష్‌లు మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమకు




కామన్పూర్ మండలం పేరపల్లి శివారులో 4 ఎకరాల 28గుంటల వ్యవసాయభూమి ఉన్నదని, 2023లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మతిస్థిమితం కోల్పోయిన తనను మభ్యపెట్టి, మద్యానికి బానిసను చేసి, బెదిరించి, భౌతిక దాడులు చేసి ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, రాఘవాపూర్ మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేషం తన పేరున రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని ఆరోపించారు. రూ. 2కోట్లు విలువచేసే భూమిని అధికారులతో కుమ్మక్కై బ్లాక్ లిస్టు నుండి తొలగించి మరీ ఆక్రమించుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. చుంచు సదయ్య అనే వ్యక్తి మధ్యవర్థిత్వం చేశాడని పేర్కొన్నారు. తనను మూడు నెలలపాటు వేంకటేశం ఇంట్లోనే నిర్బందించి, పిచ్చి ఆసుపత్రిలో చికిత్స చేయిస్తూ తనతో సంతకాలు చేయించుకున్నాడని కన్నీటి పర్యాంతమయ్యారు. ప్రస్తుతం తమ కుటుంబం రోడ్డున పడిందని, రాజకీయ పలుగుబడితో తమను బెదిరింపులకు గురిచేస్తున్నాడని భయాందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తమ భూమిని తమకు ఇప్పించాలని వేడుకున్నారు.

## సిలిండర్, గ్యాస్ స్టవ్ పంపిణీ చేసిన సర్పంచ్ మనోహర్ రావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మోట్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల కు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజనం వంట కోసం LPG గ్యాస్ సిలిండర్లు, స్టౌవ్ పాఠశాలకు సరఫరా చేసిన సందర్భంగా మోట్లపల్లి గ్రామ సర్పంచ్ తులా మనోహర్ రావు చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ గౌడ్, పులి శ్రీనివాస్ రెడ్డిలకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తుల మనోహర్ రావు మాట్లాడుతూ పాఠశాలలో మంచి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని సూచించారు. విద్యార్థులు



క్రమశిక్షణతో కష్టపడి చదివి మంచి ఉన్నత స్థానంలో నిలవాలని కోరారు. అలాగే పాఠశాలకు ఏ అవసరం ఉన్న వసతుల విషయంలో సహకరించడానికి ముందు ఉంటానని సర్పంచ్ మనోహర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ గౌడ్, పులి శ్రీనివాస్ రెడ్డి, మధ్యాహ్న భోజన వంట వర్కర్ లక్ష్మ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**
**- 2 నెలలలోగా కమాన్ పూర్ తహసీల్దార్ కార్యాలయం పూర్తి చేయాలి**
**- రామగిరి మండలం లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమా ణాలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలం చందన పూర్ గ్రామంలో జడ్పిహెచ్ఎస్, ఎంపిపిఎస్ పాఠశాలలను, రత్నాపూర్ గ్రామం లోని రాంనగర్, లక్ష్మ నగర్ ఆర్ & ఆర్ ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాఠశాలలో పిల్లలకు అందుతున్న విద్యా ప్రమాణాలను కలెక్టర్ పరిశీలిం చారు. ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, వెనుకబడిన విద్యార్థులపై అధిక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో ఉన్న మౌలిక వసతులు, విద్యార్థుల వివరాలను ఎప్పటికప్పుడు యు.ఐ.డి.సి లో అప్ డేట్ చేయాలని అన్నారు. పాఠశాలలో ఏదైనా అవసరాలు ఉంటే ప్రతిపాదన సిద్ధం చేసి పంపాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం రత్నాపూర్ ఆర్ & ఆర్ కాలనీని పరిశీలించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. అంతకుముందు కమాన్ పూర్ మండలంలో నూతనంగా నిర్మిస్తున్న తహసీల్దార్ కార్యాలయం పనులను కలెక్టర్ పరిశీలించి రెండు నెలల లోగా భవన నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు నూతన తహసీల్దార్ కార్యాలయం అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ సుమన్, ఎంపీడీవో శైలజ రాణి, మంథని డీ.ఈ పి.ఆర్ అప్పల నాయు డు, ఏఈలు వరలక్ష్మ, జగదీష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రం సందర్శన...

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని రంగాపూర్ అంగన్వాడి కేంద్రాన్ని సర్పంచ్ గంట రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ దేవేంద్ర ఆధ్వర్యంలో సర్పంచ్ను శాలువాతో సన్మానించారు. అనంతరం సర్పంచ్ అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారంతోపాటు కోడిగుడ్లు అందించాలని సూచించారు. అలాగే పిల్లలకు ఆట వస్తువులతో విద్య బోధించాలని సూచించారు.



## ధూప దీప నైవేద్యం పూజ ప్రారంభం

**- మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్**

**సూర్య, మంథని రూరల్**

మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి టెంపుల్‌లో మంగళ వారం ధూప దీప నైవేద్యం మొదటి పూజా కార్యక్రమం పురోహితులు లోకే జితేందర్ ప్రారంభించారు. శ్రీ అభయాంజనేయ స్వామి టెంపుల్‌కి దూప దీప నైవేద్యం పథకం మంజూరు చేయించి స్వామివారికి నిత్యం పూజలు అందుకునే విధంగా చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. వారికి ఆ భగవంతుడు ఎల్లప్పుడు తోడునీడగా ఉండాలని మొక్కులు చెల్లించారు. అనంతరం పురోహితులు లోకే జితేందర్‌కు మడి వస్త్రములు కండువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగుల శారద, రాజయ్య, ఉప సర్పంచ్ వేముల శ్రవణ్ కుమార్, వార్డుసభ్యులు దువాసి సదయ్య, నాయకులు జంజర్ల మొగిలి, ముత్యాల రాజేష్, లింగాల నరేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రచారాలు మొదలుపెట్టిన ఆశావాహులు

## హుజురాబాద్‌లో మొదలైన ఎన్నికల హడావుడి

**సూర్య, హుజూరాబాద్**



మునిసిపల్ ఎన్నికల నోటిఫికేషన్‌ను ఎన్నికల సంఘం ఇంకా ప్రకటించక పోయినా మునిసిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా పోటీ చేసే ఆశావాహులు మాత్రం అప్పుడే ప్రచారాలు మొదలు పెట్టడంతో హుజురాబాద్ లో ఎన్నికల హడావుడి మొదలైంది. ఈనెల 1న మునిసిపాలిటీ వార్డుల డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను ప్రకటించడంతో గతంలో గెలిచిన కౌన్సిలర్లు, ఈసారి ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్న ఆశావాహులు గత ఐదారు రోజులుగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారాల నిర్వహిస్తున్నారు. తాజా మాజీ కౌన్సిలర్లు తాము గత పదవీకాలంలో వార్డుకు చేసిన సేవలను గుర్తు చేస్తూ ఈసారి కూడా తమనే గెలిపించాలని తమకు అవకాశం కల్పించాలని ఓటర్లను కోరుతున్నారు. పోటీ చేయాలనుకునే వివిధ పార్టీల ఆశావాహులు సైతం తాము కూడా తక్కువేమీ కాదని ఇంతవరకు తాజా మాజీ కౌన్సిలర్లు ప్రజలను పట్టించుకోలేదని, తమ ఆస్తులే పెంచుకున్నారు తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు చేయలేదని తమకు ఈసారి అవకాశం ఇస్తే మీ సేవ చేసుకుంటామని చెప్తున్నారు. హుజురాబాద్ పట్టణంలోని కొన్ని వార్డుల్లో పోటీ చేసే వారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఆశావాహులు, తాజా మాజీలు వంతుల వారీగా ఇండ్లకు వచ్చి తమకు మద్దతు పలకాలని కోరుతున్నారు. అసలు రిజర్వేషన్లు ప్రకటించకపోయినప్పటికీ ప్రచారాలు మాత్రం జరుగుతూనే ఉన్నాయి. మున్సిపల్ చైర్మన్ పదవి ఎస్సి కి కేటాయిస్తారని కొంత ప్రచారం జరిగిన, ఇప్పుడది బీసీ జనరల్‌గా అయ్యే అవకాశం ఉంటుందని మరో ప్రచారం జరుగుతుంది. చైర్మన్ పదవి రిజర్వేషన్ కేటాయింపును బట్టే పోటీ చేయాలని కొందరు ఆలోచిస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు, బిజెపి నాయకులు హుజరాబాద్ మున్సిపాలిటీ పై తమదే జెండా ఎగురుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా తాజా మాజీ కౌన్సిలర్లు ఆశావాహుల ప్రచారాలతో హుజురాబాద్ రాజకీయం వేడెక్కింది అని చెప్పవచ్చు.

## శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు

**సూర్య తిమ్మాపూర్**



స్థానిక శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ క్రైమ్‌లు, బ్యాంకింగ్ ఫ్రాడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్లు, ఆన్‌లైన్ లావాదేవీల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వెంకటేశ్వర్లు, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ వెంకటేష్ , తిమ్మాపూర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సదన్ కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాలు, మొబైల్ బ్యాంకింగ్ మోసాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఏ బ్యాంకు కూడా ఓటీపీలు లేదా లింకులు పంపదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ రిసోర్స్ పర్సన్ జీవన్, వివిధ విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మధు.ఓ, అనిల్ ఎ., కళాశాల చీఫ్ లైబ్రేరియన్ గొంటి రమేష్, ఏవో పారువేల రామారావు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా పరిషత్ కార్యాలయంలో ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సి.ఇ.ఓ) మొగిలి శ్రీనివాస్ చేతి మీదుగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ 2026 సంవత్సరపు నూతన క్యాలెండర్, డైరీని కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సి.ఇ.ఓ మొగిలి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, టిపిటిఎఫ్ లాంటి ఉపాధ్యాయ సంఘాలు అంతా విద్యాభివృద్ధికి, సమాజ చైతన్యానికి మరింత తోడ్పడాలని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పథంలో నడపాలని,ఆ దిశలో చక్కటి సేవలందించాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగ రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి వేల్పుల బాలయ్య, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యురాలు టి.జానకి దేవి, రాష్ట్ర కౌన్సిలర్స్ అర్కాల శ్రీనివాస్, కోట రామస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీధర్,ఎన్.రామస్వామి,జిల్లా కార్యదర్శులు నాగుల శ్రీనివాస్, జి.చంద్రమౌళి, పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగల్ల చంద్రశేఖర్, ఉపాధ్యాయ ఉద్యమ సీనియర్ నాయకులు కోల రాజమల్లు, సీనియర్ నాయకులు జి.నర్సింగం, మేడి చంద్రయ్య,టిపిటిఎఫ్ కరీంనగర్ టౌన్ అధ్య క్షులు హరికృష్ణ,టౌన్ ఉపాధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి తదితర టిపిటిఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

## వాగేశ్వరి ఫార్మసీ కాలేజీలో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలంలోని వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో, ఎస్బిఐ కలెక్టరేట్ బ్రాంచ్ కరీంనగర్ సహకారంతో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ అధికారులు ఆన్‌లైన్ ఫ్రాడ్స్, ఫిషింగ్, ఓటీపీ మోసాలు, డిజిటల్ చెల్లింపుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించారు. మహిళలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న సైబర్ నేరాలు,సోషల్ మీడియా మోసాలు, ఫేక్ కాల్స్, ఆన్‌లైన్ వేధింపులపై ఇన్స్పెక్టర్ సదన్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సైబర్ భద్రతపై స్పష్టమైన అవగాహన పొందారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాగేశ్వరి విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, మెంబర్లు వి. వినోద్, సిహెచ్ ప్రకాశ్ రెడ్డి, ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఆర్. రామకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సమ్మక్క - సారలమ్మ జాతర ఏర్పాట్లను వేగవంతం చేయాలి

**- జిల్లా సహాయ కమిషనర్ సుప్రియ**

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలం కేశవపట్నంలో జరుగుతున్న సమ్మక్క – సారలమ్మ జాతర ఏర్పాట్లను మరింత వేగవంతం చేయాలని దేవాదాయ, ధర్మాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ సుప్రియ సూచించారు. మంగళవారం ఆమె ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి జాతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గద్దెల ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాలను ఆమె సమగ్రంగా పరిశీలించి, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, రహదారి సౌకర్యాల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సమ్మక్క – సారలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజేంద్ర ప్రసాద్, ఎంపిఓ ప్రభాకర్, ఈవో మారుతి రావు పాల్గొన్నారు.

## బోరు మరమ్మతు చేయించిన సర్పంచ్

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని 6, 7 వార్డులో బోరు పాడవడంతో తాగునీటి సమస్య తలెత్తింది. ఈ విషయాన్ని గమనించిన సర్పంచ్ గుజ్జుల శ్వేత ప్రణీత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని వార్డు సభ్యులతో కలిసి బోరు మరమ్మతులు చేపట్టించి సమస్యను పరిష్కరించారు. దీంతో స్థానిక ప్రజలు సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సకాలంలో స్పందించి తాగునీటి ఇబ్బందులను తొలగించినందుకు హర్షం వ్యక్తం చేశారు.



## కొండపాక గ్రామస్తుల ఐదేళ్ల నిరీక్షణకు తెర

**- మళ్ళీ మొదలైన మానేరు నీటి సరఫరా**

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని కొండపాక గ్రామంలో గత ఐదు సంవత్సరాలుగా నెలకొన్న తాగు నీటి సమస్య పరిష్కారమైంది. మానేరు నది నుంచి నిలిచి పోయిన మంచినీటి సరఫరాను గ్రామ సర్పంచ్ దాట్ల వీరస్వామి మంగళవారం పునరుద్ధరించారు. ఇటీవలి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, సర్పంచ్ ప్రత్యేక చొరవ తీసుకుని పైపులైను మరమ్మతులు చేయించారు. గ్రామస్తుల సమక్షంలో ఆయన నీటి సరఫరాను ప్రారంభించారు. ఐదేళ్ల తర్వాత తిరిగి మంచినీరు సరఫరా కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, సర్పంచ్ వీరస్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

**సూర్య కరీంనగర్**



తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కరీంనగర్ ట్రాఫిక్ పోలీసు అధికారుల సమన్వయంతో పట్టణంలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులకు వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, రోడ్డు నియమాలు పాటించని యెడల చట్టపరంగా శిక్షలకు గురికావాల్సి వస్తుందని, వాహనాలు నడిపేటప్పుడు మోటారు వాహనాల చట్టంలో నిబంధనలను పాటించని యెడల రోడ్డు ప్రమాదాలకు గురై అంగవైకల్యము లేదా మరణాలు సంభవిస్తున్నాయని తెలియజేశారు, కావున విద్యార్థులు రోడ్డు నియమాలు పాటించకుండా వాహనాలు నడిపి వారి యొక్క బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు రోడ్డు భద్రతపై తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ప్రతిజ్ఞ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరీముల్లా ఖాన్, డిప్యూటీ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తనకు మహేష్, ఎస్సై గణేష్, కళాశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## టీజీఎన్‌పీడీసీఎల్ 'ప్రజా బాట' కార్యక్రమం

**సూర్య కరీంనగర్ టౌన్**



ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (TGNPDCL) మేనేజింగ్ డైరెక్టర్, చైర్మన్ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు కరీంనగర్ టౌన్‌ఉ2 సెక్షన్ పరిధిలో 'ప్రజా బాట' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజినీర్ (ఆపరేషన్) బి.అశోక్, సూపరింటెండింగ్ ఇంజినీర్ ఎం.రమేశ్ బాబు, డివిజనల్ ఇంజినీర్ జె. రాజాం, ADE (ఆపరేషన్) టౌన్–2తో పాటు అసిస్టెంట్ ఇంజినీర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో మూడు చోట్ల డీటీఆర్ ఏబీ స్విచ్ మరమ్మతులు, స్ట్రక్చర్ రెక్టిఫికేషన్, కొత్త డీటీఆర్ ఏర్పాటు, వదులుగా ఉన్న లైన్ల సరిదిద్దడం పనులు అక్కడికక్కడే చేపట్టారు. పండుగల సమయంలో గాలిపటాల ఎగురవేతలో పాటించాల్సిన విద్యుత్ భద్రతా చర్యలపై వినియోగదారులకు అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజల చురుకైన భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతమైంది.

## జిల్లా, కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీల నూతన నియామకాల కోసం దరఖాస్తుల స్వీకరణ

**సూర్య కరీంనగర్**



జిల్లా కాంగ్రెస్ కమిటీ, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీల్లో నూతన నియామకాల కోసం ఆశావాహుల నుంచి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రతినిధులు నమిండ్ల శ్రీనివాస్, గౌస్ పాషా, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తూ జిల్లా, కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీల్లో పదవులు కేటాయిస్తామని తెలిపారు. పార్టీని నమ్ముకుని పనిచేసిన వారిని దేవస్థానాలు, వివిధ శాఖల ఖాళీలకు నామినేట్ చేసి అందరికీ న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ తాజ్, శ్రావణ్ నాయక్, సిరాజుద్దీన్, ఎస్.ఏ. మోసిన్, అహమ్మద్ అలీ, అబ్దుల్ రహమాన్, సిరిపురం నాగప్రసాద్ తదితరులు,భారీ సంఖ్యలో ఆశావాహులు పాల్గొన్నారు.

### "ఆల్ఫోర్స్" నరేందర్ రెడ్డి స్వగృహంలో
# శ్రీ గోదారంగనాధుల కళ్యాణ మహోత్సవం

**సూర్య కరీంనగర్**

ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్వగృహంలో శ్రీ గోదారంగనాధుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ధనుర్మాసం విశిష్టమైనదని, ఈ మాసంలో శ్రీమహావిష్ణువును ఆరాధించడం వల్ల శుభఫలితాలు, భోగభాగ్యాలు కలుగుతాయని అన్నారు. భగవంతుని పూజతో పాటు ధర్మాన్ని అనుసరించడం సమాజాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.వేదమంత్రాల నడుమ సాంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ మహోత్సవంలో గృహాన్ని పుష్పాలు, మాలలతో అందంగా అలంకరించారు. ధనుర్మాసంలో నిర్వహించే శ్రీ గోదా



రంగనాధుల కళ్యాణం కన్నుల పండుగగా నిలుస్తుందని తెలిపారు. సప్తగిరి కాలనీలోని శ్రీ కోదండ రామాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటా శ్రీ గోదారంగనాధుల కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమం జరగడం పూర్వజన్మ సుకృతమని అన్నారు.ఈ కార్యక్రమంలో కే.గౌతమ్ రావు (వికాస తరంగిణి కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు), తుమ్మల రమేష్ రెడ్డి (శ్రీ కోదండ రామాలయం గౌరవ అధ్యక్షులు, వికాస తరంగిణి సభ్యులు, మాజీ కార్పొరేటర్), గోనె రాజి రెడ్డి (కోదండ రామాలయం కార్యదర్శి), ముస్కు రాజి రెడ్డి, ఉమా రాణి, సిహెచ్ అరుణ తదితరులు పాల్గొన్నారు.



# అవగాహనతోనే రోడ్డు ప్రమాద రహిత భవిష్యత్తు

### - ఎంవిఐ కంచి వేణు

**సూర్య, హుజురాబాద్**

రేపటి పౌరులైన విద్యార్థులు రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన కలిగి ఉంటే రాబోయే తరంలో ప్రమాదరహిత భవిష్యత్తుగా మారుతుందని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. మంగళవారం రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల పై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు ప్రజలకు తెలిసి ఉండాలని, ముఖ్యంగా విద్యార్థులకు తెలియడం వల్ల భవిష్యత్తులో సమాజంలో రోడ్డు ప్రమాద రహితంగా మారుతుందని, ఈ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ విద్యార్థు



లకు రోడ్డు భద్రత నియమ నిబంధనలు వివరించాల్సి ఉంటుందన్నారు. బాల్య దశలోనే వారికి రోడ్డు భద్రత నియమాలు తెలపడం వల్ల వారు యువకులుగా మారిన తర్వాత ఖచ్చితంగా నియమ, నిబంధనలు పాటిస్తారని అన్నారు. ఈ పరిస్థితి వస్తే రాబోయే తరంలో రోడ్డు ప్రమాదాల నివారణ సులభం అవుతుందని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి నడపడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన ఉంటే భవిష్యత్తు లో అలాంటి తప్పులు జరగవున్నారు. ప్రమాదాల నివారణకు విద్యార్థులు, ప్రజలు బాధ్యత వహించాలని అన్నారు. భవిష్యత్తు తరానికి రోడ్డు భద్రత ప్రాముఖ్యతను తెలియజేయడం, ప్రమాదాలను తగ్గించి, ప్రాణాలను కాపాడటం జరుగుతుందని అన్నారు. వ్యాసరచన పోటీలో విజేతలైన విద్యార్థులకు బహుమతుల అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోరేం సంజీవ రెడ్డి, హుజురాబాద్ అధ్యక్షులు వి. వెంకటేశ్వర్లు, పి. సతీష్, విన్సెంట్ జార్జ్, ముచ్చ నారాయణ రెడ్డి, రాజ్ కుమార్, రవీందర్ రెడ్డి, రవీందర్, కిరణ్ కుమార్, కోటేశ్వర్, ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే కుటుంబంలోని ఓట్లు ఒకే పోలింగ్ బూత్‌లో రావాలి

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ ఓటర్ జాబితాలో ఒకే ఇంటి నెంబర్ లో నమోదైన ఓట్లు ఒకే బూత్ లో కాకుండా మరొక పోలింగ్ బూత్ లో ఉండటంవల్ల ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని వెంటనే ఒకే కుటుంబంలోనీ ఓట్లు ఒకే




పోలింగ్ బూత్ లో రావాలనికోరుతూ మంగళ వారం అదనపు కలెక్టం (స్థానిక సంస్థలు) అశ్విని తానాజీ వాకడేకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్లా హరి శంకర్ మాట్లాడుతూ ఒకే ఇంటిలోని వ్యక్తులు ఒకే పోలీస్ స్టేషన్లో పేర్లు రానందున దూర ప్రాంతం వెళ్లలేక ఓటు హక్కును వినియోగించుకోలేక ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల పోలింగ్ శాతం తగ్గే అవకాశం ఉందని తెలిపారు.గతంలో జరిగిన ఎలక్షన్ లో ఓటర్ లిస్టుకు, ఇప్పుడు వచ్చిన ఓటర్ లిస్ట్ కు చాలా వ్యత్యాచాలు ఉన్నాయని, కొత్త ఓటరు అప్లై చేసిన వారు స్థానికంగా ఉన్నారో లేదో తెలుసుకున్న తర్వాతనే ఓటర్ నమోదు చేయాలని అన్నారు. దీనికి అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే స్పందిస్తూ మాట్లాడుతూ ఒకే కుటుంబం లోని ఓట్లు ఒకే బూత్ లోకి వచ్చే విధంగా జిల్లా యంత్రాంగం సవరించడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్యవంతమైన ఓటరు ప్రక్రియ జరిగే విధంగా సహకరించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్తినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజా వాడితే కఠిన చర్యలు

**- ఎస్ఐ ఆవుల తిరుపతి హెచ్చరిక**

**సూర్య, వీణవంక**




వీణవంక మండల పరిధిలో చైనా మంజా (నైలా న్ దారాలు) వినియోగం పూర్తిగా నిషేధమని, చైనా మాంజా వాడితే కఠిన చర్యలు తీసుకోబడ తాయని వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి స్పష్టం చేశారు. మంగళవారం ఎస్ఐ మాట్లాడుతూ పండగల సందర్భంగా గాలి పటాలు ఎగరేసే సమయంలో చైనా మంజా వాడటం వల్ల పక్షులు, పశువులు, ద్విచక్ర వాహనదారులు తీవ్రంగా గాయపడే ప్రమాదం ఉందని తెలిపారు. గతంలో చైనా మంజా కారణంగా ప్రాణ నష్టం కూడా సంభవించిన ఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. పండగల ఆనందం కోసం ఇతరుల కుటుంబాల్లో విషాదం నింపేలా ప్రవర్తించకూడదని ప్రజలకు సూచించారు. చైనా మంజా తయారీ, అమ్మకం, నిల్వ, వినియోగంలో పాల్గొంటే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కూడా ఈ విషయంలో జాగ్రత్తగా ఉండేటట్లు పర్యవేక్షంచాలని సూచించారు. ప్రజలు సహజమైన పత్తి దారంతో తయారైన మంజాను మాత్రమే వినియోగించి, సురక్షతంగా పండగలను జరుపుకోవాలని ఎస్ఐ కోరారు. పోలీస్ శాఖకు సహకరించి, ఏమైనా చైనా మంజా విక్రయాల సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మేడారం జాతర-2026 సమీక్ష సమావేశం

**సూర్య కరీంనగర్**

రానున్న మేడారం సమ్మక్కఉసారలమ్మ జాతర-2026ను పురస్కరించుకొని కరీంనగర్-1 డిపోలో కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి. రాజు ఆధ్వర్యంలో కరీంనగర్ 1, 2 డిపోల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతరకు వెళ్లే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సిబ్బంది విధులను నిబద్ధతతో నిర్వహించాలని, ప్రయాణికుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. జాతర విధుల్లో పాల్గొనే సిబ్బందికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. కరీంనగర్ ఆపరేటింగ్ పాయింట్ నుంచి 140 ప్రత్యేక బస్సులు




నడపనున్నట్లు పేర్కొన్నారు. డ్రైవర్లు లైవ్ డ్రైవింగ్ పాటించాలని, ఓవర్‌టేకింగ్, రోడ్డు పక్కన బస్సుల నిలుపుదల, సెల్‌ఫోన్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని ఆదేశించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల నేపథ్యంలో రోడ్డు నియమాలు పాటించి ప్రమాదాలను నివారించాలని సూచించారు.ఈ సమావేశంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్లు ఎస్.భూపతిరెడ్డి, పి.మల్లేశం,డిపో మేనేజర్లు, సూపర్వైజర్లు, ఎంప్లాయి వెల్ఫేర్ బోర్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ ముసాయిదా ఓటరు జాబితాల సవరణ కోరుతూ AIFB వినతి

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల కోసం ప్రకటించిన ముసాయిదా ఓటరు జాబితాలు తప్పుల తడకగా ఉన్నాయని వాటిని తక్షణమే సవరించాలని AIFB కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కోమటి రెడ్డి తేజ్ దీప్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్‌లు అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే (ఐఏఎస్)కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థతో పాటు చొప్పదండి, జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీల్లో డబుల్ ఓట్లు, దొంగ ఓట్లు, చనిపోయిన వారి ఓట్లు తొలగించలేదని తెలిపారు. ఇవి రిజర్వేషన్‌లపై ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు. ఒక డివిజన్ ఓటర్లు మరో డివిజన్‌లో నమోదు కావడం, ఒకే ఇంటి నంబర్‌పై ఎక్కువ మంది ఓటర్లు నమోదు కావడం వంటి తప్పులను సవరించాలని కోరారు. ముఖ్యంగా రేకుర్తి, మల్కాపూర్, చింతకుంట, కొత్తపల్లి డివిజన్లలో ప్రత్యేక దృష్టి సారించి ఓటరు జాబితాలు సరిచేయాలని AIFB జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.

## బోర్ ప్రారంభించిన బీజేపీ నాయకులు

**సూర్య కరీంనగర్**



కొత్తపల్లి మండలంలోని ఎలగందల్ గ్రామంలోనీ బస్టాండ్ కమాన్ యాదవ వాడలో మంచి నీటికి ఇబ్బంది పడుతున్న సమస్యను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్‌కి తెలుపగానే వెంటనే స్పందించి బోర్ మంజూరు చేయడం జరిగింది. బోర్‌కి మంగళ వారం మోటార్ బిగించి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి,మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు కడార్ల రతన్ కుమార్, ఎలగందుల మాజీ ఉపసర్పంచ్ బోనాల నరేష్, బోనాల అంజయ్య, జంగిలి రాజు, గడ్డి శేఖర్, జంగిలి రవి, గుండా సిద్దు, మిట్ట వంశి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మకల్ గ్రామంలో 'ప్రజా బాట' కార్యక్రమం

**సూర్య కరీంనగర్ టౌన్**




ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం బొమ్మకల్ గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ డివిజనల్ ఇంజనీర్ జంపాల రాజం, ADE గడమ్ రఘు, రాజు బొమ్మకల్ ప్రదీప్ రెడ్డి, విద్యుత్ శాఖ సిబ్బంది, బొమ్మకల్ గ్రామ రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న లూజ్ వైర్లు, వంగిన విద్యుత్ పోల్స్‌ను సరిచేసి, ఒక ట్రాన్స్‌ఫార్మర్‌లోని హెచ్‌జి ఫ్యూజ్ సెట్‌ను మరమ్మతులు చేశారు. అలాగే విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన భద్రతా జాగ్రత్తలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. తక్షణ సమస్యల పరిష్కారంతో వినియోగదారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ మహిళల డిగ్రీ కళాశాలలో థీమ్ ఆధారిత రంగోలి పోటీ

**సూర్య కరీంనగర్ టౌన్**



ప్రభుత్వ మహిళల డిగ్రీ కళాశాల, స్వయం ప్రతిపత్తి కరీంనగర్‌లో మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో బీఏ, బీకాం, బీఎస్సీ విద్యార్థినుల కోసం థీమ్ ఆధారిత రంగోలి పోటీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మ మార్గదర్శకత్వంలో జరిగింది.మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ డా. బి. రజనీ దేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలో మహిళా సాధికారత, విద్య ప్రాముఖ్యత, సామాజిక అవగాహన, విజ్ఞాన సాంకేతికత, ప్రకృతి పరిరక్షణ అంశాలపై విద్యార్థినులు తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థినుల ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని అన్నారు. పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా ముగిసింది.

# బదిలీ లేని ప్రభుత్వ అధికారులు

**- కొన్ని సంవత్సరాలుగా ఒకే చోట పనిచేయడం - అక్రమాలకు దారి తీసుతున్న వైనం**

**- బదిలీలు చేయాలంటున్న స్థానిక ప్రజలు**

**సూర్య,ముస్తాబాద్**

ప్రభుత్వ కార్యాలయంలో పని చేసే కొంత మంది అధికారులు ప్రభుత్వ రంగంలో కొన్ని సంవత్సరాలుగా ఒకే చోట బదిలీ లేకుండా పని చేస్తున్నారు.నియమాల ప్రకారం ప్రభుత్వ కార్యాలయల్లో పని చేసే అధికారులు 3-5 సంవత్సరాలకు ఒకసారి బదిలీలు జరగాలి,కానీ ముస్తాబాద్ మండలంలో ప్రభుత్వ కార్యాలయం లో పనిచేసే కొంతమంది అధికారుల బదిలీలు 5 సంవత్సరాలకు పై బడి ఆలస్యమైంది.రాజకీయ ప్రభావాలు,అధికారిక నిబంధనల అమలు లోపాల వల్లే బదిలీలు కావడం లేదని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇలా ఒకే చోట ఎక్కువకాలం పని చేయడం వల్ల అవినీతి




పలుపడే అవకాశాలు,స్థానిక వ్యవస్థలు,నాయకుల ప్రభావం పడే అవకాశం ఉంది.

**- బదిలీ కాకపోవడంతో తలెత్తుతున్న సమస్యలు.**

ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులకు బదిలీలు లేక మండలాల్లో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.వీళ్లు అంతర్గతంగా చేసే పనులతో కొంతమంది అధికారులకు చెడ్డపేరు వస్తుంది.బదిలీ లేకుండా ఒకే చోట పాతుకపోవడంతో ఎక్కడి దొంగలు అక్కడే గప్‌చుప్? అనే చందంగా మండలాల్లోని అధికారులు వ్యవహరిస్తున్నారు.ఎక్కువ కాలం ఒకే చోట పనిచేయడంతో స్థానికంగా ఉండే నాయకులు,ప్రభావం చూపే వ్యక్తులతో సఖ్యతతో ఉంటూ అక్రమాలను సక్రమం చేసే పనిలో పడ్డారు.ఇలా ప్రభుత్వ అధికారులు బదిలీ కాకపోవడంతో మండలంలో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అధికారులను బదిలీ చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

**- నెల రోజుల్లో 280 ఇండ్లు ప్రారంభానికి సిద్ధం చేయాలి**

**- ప్రతి ఎంపీడీఓ రోజూ 10 ఇండ్ల పురోగతిని పరిశీలించాలి, లబ్దిదారులతో సమావేశం కావాలి**

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై హౌసింగ్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఏఈలతో సమావేశం**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై హౌసింగ్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఏఈలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఇంచార్జి కలెక్టర్ సమావేశ మయ్యారు.ముందుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై మండలాల వారిగా సమీక్ష చేశారు. జిల్లాలో ఇప్పటిదాకా మొత్తం 7,408 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని వెల్లడించారు. 5,571 ముగ్గు పోశామని, 4,544 ఇండ్లు బేస్మెంట్ లెవెల్లో, 3,193 ఇండ్లు గోడల లెవెల్ లో, 2,370 స్లాబ్ లెవెల్ లో ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ వెల్లడించారు. ముగ్గు పోసిన వారితో ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వారిని గోడల వరకు, అక్కడి నుంచి స్లాబ్ లెవెల్ కు, తుది దశ పనులు పూర్తి చేసేలా.. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.



ప్రతి ఎంపీడీఓ ప్రతి రోజూ 10 ఇండ్ల పురోగతిని పరిశీలించాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో సమావేశం కావాలని సూచించారు. తాను ఏదో ఒక మండలంలో ఆకస్మిక తనిఖీ చేస్తానని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. లబ్దిదారులకు ఇటుకలు ఇతర సామగ్రి అందుబాటులో ఉండేలా.. సరైన ధరకు వచ్చేలా హౌసింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మేస్త్రీలు, వడ్రంగి ఇతర పని వారి వివరాలు, ఫోన్ నంబర్లు అందుబాటులో పెట్టి ఇబ్బందులు దూరం చేయాలని సూచించారు. లబ్దిదారుల నుంచి ఇంటి నిర్మాణ పనుల అడ్వాన్స్ తీసుకొని వెళ్ళిపోయిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పనులు వినియోగించుకునేందుకు అవకాశం ప్రభుత్వం కల్పించిందని, సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఎంపీడీఓలు ఆదేశించారు. పురోగతిలో ఉన్న ఇండ్ల ఫోటోలు ఎప్పటికప్పుడు హౌసింగ్ ఏఈలు ఆన్లైన్ లో అప్ లోడ్ చేయాలని, లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో ప్రతి డబ్బు జమ అవుతున్నాయని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లపై వచ్చిన దరఖాస్తులను ఆయా ఎంపీడీఓలు పరిష్కరించాలని ఆదేశించారు.

**- అధికారులకు అభినందన**

బోయినపల్లి మండలంలో 23 ఇందిరమ్మ ఇండ్లు, తంగళ్ళపల్లి మండలంలో 14 పూర్తి చేసిన ఎంపీడీఓలు, హౌసింగ్ అధికారులను అభినందించారు. మిగితా మండలాల వారు ప్రణాళిక ప్రకారం ఇండ్లను పూర్తి చేయించాలని సూచించారు. పూర్తి అయిన ఇండ్లను గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని పిలుపు నిచ్చారు. రానున్న నెల రోజుల్లో జిల్లాలో మొత్తం 280 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్, మండల ప్రత్యేక అధికారులు గీత, అఫ్జల్ బేగం, లక్ష్మరాజం, రవీందర్ రెడ్డి, హనుమంతు, షరీఫుద్దీన్, రామకృష్ణ, క్రాంతి, నజీర్ అహ్మద్, ఎంపీడీఓలు, ఏఈలు పాల్గొన్నారు.

# అంతర్గత రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి - మున్సిపల్ కమీషనర్ తో కలిసి సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్**

**సూర్య కరీంనగర్**

నగరంలోగాని గ్రామాలలోగాని అంతర్గత రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పనులు చేపట్టడం జరుగుతుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పలు సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా తయారై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు మరియు స్థానిక నాయకుల కోరిక మేరకు వాటన్నిటిని గుర్తించి డ్రైనేజీలతో పాటు సిసి రోడ్ల నిర్మాణానికి సుడా నిధులు మరియు మున్సిపల్ సాధారణ నిధులను మంజూరు చేసి పనులు వేగవంతం చేయడం జరుగుతుందన్నారు. ఆరేపల్లిలోని సరస్వతినగర్ డివిజన్ నెంబర్ వన్ లో 30 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి మరియు అదే డివిజన్ లో మరో 11 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు.అదేవిధంగా కోతిరాంపూర్ డివిజన్ నెంబర్ 40లో గణేష్ నగర్ లింకు రోడ్డు నిర్మాణానికి 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశామని నరేందర్ రెడ్డి



తెలిపారు.ఈ కార్యక్రమాలలో స్థానిక నాయకులు చెర్ల పద్మ,ఎట్టెపు వేణు,బత్తిని చంద్రయ్య,బేతి సుధాకర్ రెడ్డి,గౌరయ్యగౌడ్,సత్తినేని శ్రీకాంత్, బత్తిని శ్రీకాంత్,హనుమండ్ల వెంకట్ రెడ్డి,విఠల్ తదితరులు పాల్గొన్నారు.



## 290 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

**సూర్య, హుజురాబాద్:**

హుజురాబాద్ పట్టణం నుండి అక్రమంగా ఇతర ప్రాంతాలకు లారీలో తరలిస్తున్న 290 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని హుజురాబాద్ పోలీసులు సోమవారం అర్ధరాత్రి పట్టుకున్నారు. హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ కథనం ప్రకారం... హుజురాబాద్ పట్టణ శివారులోని బాలాజీ ట్రేడర్స్ లో పిడిఎస్ బియ్యం లారీలో తరలించడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం రావడంతో అర్ధరాత్రి పోలీసులు ట్రేడర్స్ కు చేరుకోవడంతో పోలీసులను చూసిన కూలీలు పరారయ్యారు. వెంటనే 290 క్వింటాలతో ఉన్న లారీని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం ఈ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అందజేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జనవరి 10 వరకు మున్సిపల్ ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు స్వీకరణ

**- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలోని 5 మున్సిపాలిటీల పరిధిలలో ప్రకటించిన ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీ మున్సిపల్ ఎన్నికల రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా




కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మూసాయిదా ఓటర్ల జాబితాలో వచ్చిన అభ్యంతరాలను, పొలిటికల్ పార్టీ నాయకులు లేవనెత్తిన అంశాలను క్షత్ర స్థాయిలో పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే జనవరి 10 వ తేది లోపు వ్రాత పూర్వకంగా తెలపాలని కోరారు. ప్రధానంగా ఒకే కుటుంబానికి చెందిన వారి పేర్లు వేరువేరు వార్డుల్లో ఉండటం, విలీన గ్రామాల్లోని వారందరినీ ఒకే వార్డులో ఉంచకపోవడం, పట్టణంలో ఒకే ప్రాంతానికి చెందిన వారిని రెండు, అంతకంటే ఎక్కువ వార్డుల్లోకి మార్చడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయని తెలిపారు. వీటిపై మున్సిపల్ కమిషనర్లు క్షత్ర స్థాయిలో పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛగా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని పొలిటికల్ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి. రాజ గౌడ్, మున్సిపల్ కమిషనర్ లు, పొలిటికల్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్సై నరేష్ కుమార్

**సూర్య మల్యాల**

ప్రజా సమస్యల పరిష్కారంలో సూర్య దినపత్రిక ముందుంటుందని ఎస్సై నరేష్ కుమార్ అన్నారు మంగళవారం సూర్య 2026 క్యాలెండర్ ను మల్యాల పోలీస్ స్టేషన్ లో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పత్రిక రంగంలో సూర్య దినపత్రిక ది ప్రత్యేక ఓరవడి ఉందని అన్నారు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలని ప్రజల సమస్యలను వెలికి తీసి పరిష్కరిం జరిగేలా వార్తలు ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక రిపోర్టర్ ఉత్తేం మహేష్ రిపోర్టర్ దొనకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత నేచరల్ థెరపీ విజయవంతం

**- అక్కుప్రెషర్,సుజోక్, వైబ్రేషన్, మాగ్నెటిక్ పద్ధతులతో చికిత్సలు - బీసీ సాధికారత సంఘం ప్రతినిధులు కొండ దేవయ్య, పొలాస నరేందర్**

**సూర్య, వేములవాడ**

బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో మున్నూరు కాపు సత్రంలో నిర్వహించిన అక్కుప్రెషర్, సుజోక్, వైబ్రేషన్ థెరపీ మంగళవారం చికిత్స విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా చికిత్స అందించిన వైద్యులు డాక్టర్లు టీహెచ్ ముకేష్ చౌదరి అక్కుప్రేషర్, డిఏటీ, గురుప్రీత్ సింగ్ అక్కుప్రెషర్లో డిఏటీ, చోరాలను బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో కొండ దేవయ్య, పొలాస నరేందర్ లు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరంలో ఎలాంటి మందులు లేకుండా శరీరంపై ఒత్తిడి కలిగించి,అయస్కాంత పద్ధతుల్లో జబ్బులకు చికిత్స చేసినట్లు తెలిపారు. జనవరి 1 నుండి 6 వరకు విజయవంతంగా, ఉచిత



ఆరోగ్య క్యాంప్ జరిగిందని, ఇట్టి క్యాంపులో పాల్గొని మోకాలి నొప్పులు, ఉభకాయం, రక్తపోటు, మధుమేహం,గ్యాస్ - మలబద్ధకం,గర్భాశయ నొప్పి,వెన్ను,కీళ్ళ నొప్పులు,దీర్ఘకాలిక తలనొప్పి,సయాటికా, కంటి,ముక్కు,గొంతు,చెవి సమస్యలు,ఎత్తు పెరగడం,పక్షవాతం, ఫైల్స్ - మలవ్యాధి, డిప్రెషన్,మానసిక ఒత్తిడి,చేతుల్లో,పాదాల్లో తిమ్మిరి - జలదరింపు వంటి వ్యాధుల నయం కొరకు పలువురికి చికిత్స చేశారని వెల్లడించారు. ఆరోగ్య క్యాంపులో చాల మంది పాల్గొని సద్వినియోగ పరుచుకున్నారని అన్నారు. ఆరోగ్యమే మహాబాగ్యమని, ఆరోగ్యంగా ఉంటేనే అనుకున్న లక్ష్యన్ని చేరుకుంటారని, అన్ని రంగాల్లో విజయం సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మారం కుమార్, కూరగాయల కొమురయ్య, ఇల్లందుల వెంకటేష్, నామాల పోశెట్టి,ఉయ్యాల భూమయ్య, అయిలవేని నర్సయ్య, కొండ కనుకయ్య, ఏట్టెం సాయికృష్ణ, అయిలవేని రాజు, చింతల రామస్వామి గౌడ్, దుంపట పెల్లి రాజేశం, తిరుపతి, పొత్తూరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

**- వీణవంకలో ఆర్.బి.ఎస్.  బృందం తనిఖీలు**

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. జమ్మికుంట ఆర్.బి.ఎస్. వైద్యాధికారి డాక్టర్ అభిలాష్ రెడ్డి నేతృత్వంలో ఫార్మసిస్ట్ రసమయి, ఏఎన్ఎం సరళలతో కూడిన బృందం ఈ పరీక్షలు చేపట్టింది. ?ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రధానంగా చర్మ వ్యాధులు, దంత సమస్యలు, రక్తహీనత వంటి పరీక్షలు నిర్వహించి, లోపాలు ఉన్నవారిని గుర్తించారు. వారికి అవసరమైన మందులను పంపిణీ చేయడంతో పాటు, సరైన ఆరోగ్య జాగ్రత్తలను సూచించారు. అలాగే విద్యార్థుల ఎత్తు, బరువు ఆధారంగా బిఎంఐ పరీక్షలు నిర్వహించి పోషకాహార లోపంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ . రాజిరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి వైద్య పరీక్షల ద్వారా విద్యార్థుల్లోని ఆరోగ్య సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించవచ్చని తెలిపారు. శారీరక ఆరోగ్యం బాగుంటేనే మానసిక వికాసం కలుగుతుందని, తద్వారా విద్యార్థులు చదువులో రాణించగలరని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు ఆరోగ్యవంతులైన విద్యార్థుల చేతుల్లోనే ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు ఎన్. రామ్ మోహన్, అధ్యాపకులు కత్తెరశాల రవీందర్, సుమలత, శోభన్ బాబు, కరుణ, జైపాల్ రెడ్డి, కల్పన, స్వప్న, అధ్యాపకేతర సిబ్బంది ఎండి. జమీల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సిర్సపల్లి డంపింగ్ యార్డ్ ప్రతిపాదన వెనక్కి తీసుకోండి

**- శాసన మండలిలో ఎమ్మెల్సీ, డాక్టర్ బల్మూర్ వెంకట్**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్ పట్టణాన్ని ఆనుకుని ఉన్న సిర్సపల్లి గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్న డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని ఎమ్మెల్సీ, డాక్టర్ బల్మూరి వెంకట్ అన్నారు. మంగళవారం ఆయన శాసన మండలిలో డంపింగ్ యార్డ్ గురించి మాట్లాడుతూ డంపింగ్ యార్డులో " వ్యర్థాలను కాల్చడం వల్ల గాలిలోకి విడుదలయ్యే కాడ్మియం, క్రోమియం వంటి రసాయనాల వల్ల పెద్దలతో పాటు చిన్న పిల్లలు ప్రమాదకరమైన రోగాల బారినపడే అవకాశం ఉందన్నారు. సిర్సపల్లిలో డంపింగ్ యార్డ్ తో చుట్టుపక్కల గ్రామాలు కూడా కాలుష్యానికి గురై, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురై అవకాశం ఉందని, భూగర్భ జలాలలో కాలుష్యం పెరుగుతుందని, పంట పొలాల విలువ పడిపోయి రైతులు తీవ్రంగా నష్ట పోతారన్నారు. హుజురాబాద్ పరిసర ప్రాంతాల ప్రజలు, రైతులు, తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారని, సిర్సపల్లిలో తలపెట్టిన డంపింగ్ యార్డు ఏర్పాటును విరమించుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## ఏబీవీపీ తెలంగాణ స్టేట్ జాయింట్ సెక్రటరీ గా అలివేలి రాజు నియామకం

**సూర్య, కరీంనగర్**



అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 44 వ రాష్ట్ర మహాసభలలో రాష్ట్ర అధ్యక్షుడు రావుల కృష్ణ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల నివాసి, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు అలివేలి రాజుని స్టేట్ జాయింట్ సెక్రటరీ గా నియమితుల య్యారు. ఈ సందర్భంగా అలివేలి రాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై,విద్యారంగ సమస్యల పై అనేక ఉద్యమాలు చేసి విద్యార్థులకు అండగా ఉంటామన్నారు.తనకు స్టేట్ జాయింట్ సెక్రటరీ గా అవకాశం కల్పించిన రాష్ట్ర శాఖకు రాజు ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామపంచాయతీ సిబ్బంది కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, గంగాధర**



గంగాధర మండలం ఉప్పర మల్యాల గ్రామపంచాయతీ సిబ్బంది కుటుంబానికి గ్రామ పాలకవర్గం ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు.. గ్రామపంచాయతీ కార్మికుడి తల్లి లంకదాసరి భూధమ్మ కుటుంబానికి గ్రామం వార్డ్ మెంబర్లు ఆళ్ల పావని విజేందర్ రెడ్డి, కడారి అభిలాష్ రెడ్డి, గుజ్జెటి సంపత్,, వడ్లకొండ రాజశేఖర్, అమెరిశెట్టి ప్రవీణ్, లంకదాసరి చాణక్య గార్లు కలసి ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి 6000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. పాలకవర్గాన్ని గ్రామస్తులు అభినందించారు.

## చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

**- డిఆర్ఓ ముషీర్**

**సూర్య, కొడిమ్యాల**



సంక్రాంతి పండుగ సందర్భంగా నిషేధిత చైనా మాంజాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిఆర్ఓ ముషీర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని పలు కిరాణం షాపులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా చైనా మాంజా వినియోగించకుండా తనిఖీలు చేపడుతున్నామన్నారు.ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఆనందరావు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన ముదుసు రాయమల్లు ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మృతుడి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయంను లద్నాపూర్ సర్పంచ్ వనం రాంచందర్ రావు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అడ్డూరి శ్రీకాంత్, వార్డు సభ్యులు దుబాసి విజయ-రంగయ్య, తోట్ల శైలజ - సాగర్, మల్లారపు స్వామి, సీనియర్ నాయకులు స్వామి గౌడ్, రొడ్డ రమేష్, తోట్ల సాయి, అక్కపాక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయానికి యత్నం - ముగ్గురు అరెస్ట్

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయానికి యత్నిస్తున్న ముగ్గురు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ నరేష్ తన సిబ్బందితో కలిసి హైదరాబాద్ఉగోదావరిఖని బైపాస్ రోడ్డులోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్న రెండు బైకులను ఆపగా వారు పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే వారిని పట్టుకుని తనిఖీ చేయగా ఒక బైక్ పెట్రోల్ ట్యాంక్ కవర్లో గంజాయి లభ్యమైంది.విచారణలో నిందితులు సాయి వర్షిత్ (రామగుండం), సాయి కార్తీక్, సాయి తేజగా గుర్తించారు. అరకు ప్రాంతం నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి కరీంనగర్లో విక్రయించేందుకు వచ్చినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి గంజాయి, రెండు బైకులు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. గంజాయి విక్రయం లేదా వినియోగంలో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తీసుకుని రౌడీషీట్లు ఓపెన్ చేస్తామని కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. యువత గంజాయికి దూరంగా ఉండి భవిష్యత్తును నాశనం చేసుకోరాదని విజ్ఞప్తి చేశారు.

## ఆర్ఎస్ఎస్‌ను అర్థం చేసుకోవాలంటే సంఘంలోకి వచ్చి పని చేయాలి

**- కాచం రమేష్**

**సూర్య, కరీంనగర్**



వందేళ్లుగా సమాజ, మాతృభూమి సేవ కోసం స్వచ్ఛందంగా పనిచేస్తున్న ఏకైక సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అని తెలంగాణ ప్రాంత కార్యవాహ కాచం రమేష్ జీ అన్నారు. ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా కరీంనగర్లో నిర్వహించిన విద్యావేత్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఆర్ఎస్ఎస్‌ను మత లేదా రాజకీయ కోణంలో కాకుండా సమాజ నిర్మాణ దృష్టితో అర్థం చేసుకోవాలని, సంఘాన్ని తెలుసుకోవాలంటే కనీసం ఆరు నెలలు సంఘంలో పనిచేయాలని సర్ సంఘచాలక్ మోహన్ భగవత్ జీ పిలుపును గుర్తు చేశారు. సమాజ పరివర్తన ద్వారా దేశ పరమవైభవం సాధ్యమనే లక్ష్యంతో పంచ పరివర్తన్ కార్యక్రమాలను సంఘం ముందుకు తీసుకెళ్తోందన్నారు.ఈ సమావేశంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ సంఘచాలక్ డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, కరీంనగర్ జిల్లా సంఘచాలక్ సీఏ. నిరంజనాచారి, జిల్లా సహ సంఘచాలక్ ఎలగందుల సత్యనారాయణతో పాటు విద్యావేత్తలు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి ని కలిసిన బీజేపీ శ్రేణులు

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండల శ్రేణులు మంగళవారం కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసినట్లు మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి తెలిపారు.గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరుతూ రాంహన్మాన్ నగర్ ఉప సర్పంచ్ అందె శేఖర్, వార్డు సభ్యులు ప్రవీణ్,కొమ్ము శేఖర్, బీజేపీ నాయకులు పిస్క క్రిష్ణకిషోర్ లు కరీంనగర్ మాజీ మేయర్ వై. సునీల్ రావు తో కలిసి మంత్రి కి వినతి పత్రం ఇచ్చారు.తమ ఆశ్రమం లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని శ్రీరామచంద్ర ఆశ్రమం కాలనీ, అధ్యక్షులు రామరాజు, కార్యదర్శి అశోక్, సభ్యులు శ్రీరాములు,ఆశ్రమం మేనేజర్ మాచర్ల అంజయ్య లు మంత్రి ని కోరారు.జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, తదితరులు కేంద్ర మంత్రి ని కలిసిన వారిలో ఉన్నారు.

## కండక్టర్ అభ్యర్థులకు వైద్య పరీక్షలు.

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ ఆర్టీసీ జోనల్ హాస్పిటల్లో పొరుగు సేవల నియామక ప్రక్రియలో భాగంగా అభ్యర్థులకు సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా.ఎ వి. గిరిసింహారావు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రమశిక్షణ తో వ్యసనాలకు దూరంగా ఉంటూ సంస్థ ప్రతిష్ట ను ఇనుమడింపచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డా.వసుధ.డా శివ జ్యోతి.రయాజ్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు..

# పదోన్నతి పొందిన తహసిల్దార్ ను సన్మానించిన మార్కెట్ చైర్మన్.

## -రాష్ట్రస్థాయి ప్రశంస పత్రం అందుకోవడం గర్వకారణం. -శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న పుల్లూరి జగదీశ్వర్ రావు కు ఇటీవల ప్రజావాణి రెండవ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి ప్రశంస పత్రం రావడం మండలానికి ఎంతో గర్వకారణమని శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్ పనిచేసిన పుల్లూరి జగదీశ్వర్ రావు డిప్యూటి కలెక్టర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, పాలకవర్గ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి తో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ తహసీల్దార్ ఇక్కడి రైతుల సమస్యలు నేర్పుతో, ఓర్పుతో త్వరిత గతిన పరిష్కారం చేసి ఉన్నతాధికారులతో



ప్రశంసలు అందుకోవడంతోపాటు రైతులు ఎల్లకాలం గుర్తుండి పోయే విధంగా పనిచేశారని కొనియాడారు. డిప్యూటి కలెక్టర్ గా పదోన్నతి పొందిన తాహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావును అధికారులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమం అమలులో మంచి పనితీరు కనబరిచి రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం మండలానికి ఎంతో గర్వకారణమే కాకుండా అది తహసిల్దార్ పనితీరుకు అద్దం పట్టిందన్నారు. డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొంది భవిష్యత్తులో మరింత మెరుగైన పనితీరుతో జిల్లా, రాష్ట్రస్థాయిలో ముందుండాలని ఆకాంక్షించారు.చైర్మన్ తిరుపతి రెడ్డి అతిథులందరికీ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిటి గర్రెపల్లి శంకర్ గౌడ్,ఏఎంసి వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, ఏవో నాగార్జున,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య,సర్పంచు లు బంగారి రమేష్, కొత్తూరి లక్ష్మ- మొండయ్య ,కార్యదర్శి ప్రేమ్ కుమార్, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మాజీ ఎంపిటిసి చలిగంటి రామచంద్రం, డైరెక్టర్లు ఏనగంటి రవి, ఎండి రసూల్, దోబిళ్ళ సంపత్, కూనారపు రమేష్, కలవేన రాజయ్య, దొమ్మటి రాజయ్య, దాగేటి రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# కట్టెల పొయ్యి కాలం చెల్లింది.

## -సర్పంచ్ జ్యోత్స్న శ్రీనివాస్.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం వర్కర్లకు ఇకనుండి కట్టెల పొయ్యి కాలం చెల్లిందని సర్పంచ్ యాదగిరి జోత్స్న- శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం జాఫరా?న్పేట్ గ్రామంలో కలెక్టర్ పంపించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గ్యాస్ సిలిండర్ స్టవ్ అందించారు. గత కొన్ని ఏళ్లుగా మధ్యాహ్నం భోజనం వర్కర్లు కట్టెల పొయ్యితో తీవ్ర ఇబ్బందులు పడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్యాస్ స్టవ్ సిలిండర్ అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రావణి -శ్రావణ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శంకర్, పాఠశాల ఉపాధ్యాయులు, మధ్యాహ్నం భోజన వర్కర్లు పాల్గొన్నారు.

# గ్యాస్ బండలు, స్టవ్ లపంపిణీ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామంలోని ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం వంట కోసం కలెక్టర్ పంపించిన గ్యాస్ బండలు, స్టవ్ లను గ్రామ సర్పంచ్ పొషాల శైలజ- సదానందం పంపించేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం నిర్వాహకులకు కట్టెలు తీవడము, మంట పొగ లేకుండా ఇబ్బంది తప్పడం ఎంతో సంతోషమన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అనేక సమీకరణాలు చేస్తూ మహిళల సంక్షమం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఉపాధ్యాయులు చల్ల మానస, ఉయ్యాల రాధ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షమానికి కాంగ్రెస్ అండా.

## -మార్కెట్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మహిళల సంక్షమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గొపగోని సారయ్య గౌడ్ లు అన్నారు. మంగళవారం కాల్వశ్రీరాంపూర్ మండలం అంకంపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచ్ కొత్తూరి లక్ష్మ -మొండయ్య, ఉప సర్పంచ్ తోట కుమార్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణి చేపట్టారు. ఈ కార్య క్రమానికి హాజరైన చైర్మన్ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్, మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# డిటిఎఫ్ నూతన సంవత్సర డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మొట్లపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో మంగళవారం మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్, గ్రామ సర్పంచ్ తులా మనోహర్ రావు లు డిటిఎఫ్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గాదర్ల మొండయ్య, డి టి ఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు బి మహేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సరిగొమ్ముల వెంకటరమణ, శ్రీరాంపూర్ హై స్కూల్ ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు కే వెంకటేష్, మొట్లపల్లి హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు కొండ శ్రీధర్ గౌడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యా యులు పులి శ్రీనివాస్ రెడ్డి, హై స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణ కోసం గ్రామ సభలు

**సూర్య పెగడపల్లి**




మండలంలోని దేవి కొండ, ల్యాగలమర్రి, నందగిరి గ్రామాలలో మంగళవారం మిడ్ మానేరు రిజర్వాయర్ లోకి నీరు లాగడం కోసం భూ సేకరణ గ్రామసభల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీ ఆవరణలో జగిత్యాల ఆర్డీవో పులి మధుసూదన్ గౌడ్, డి ఈ నరసింగారావు అధికారులు పాల్గొని కాళేశ్వరం ప్రాజెక్ట్ లింక్ -×× క్రింద శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి రోజుకు 1.10 టి.ఎం.సి. నీటిని అదనంగా మిడ్ మానేరు రిజర్వాయర్ లోకి తక్షణ నీటి నిల్వలు లాగడము కొరకు భూసేకరణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ పనులకు గాను దేవి కొండ గ్రామంలో 48 మంది రైతులు నుండి 16 . 18, ల్యాగలమర్రి లో125 మంది రైతులునుండి విస్తీర్ణం 41.2450, నందగిరిలో 8మంది రైతుల నుంచి విస్తీర్ణం 1.08 భూసేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆనంద్ కుమార్ గ్రామాల సర్పంచులు నామా సురేందర్ రావు, ఎలకటూరి రవి, ధనియాల రజిత సురేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డిడిఎన్ అర్చకుల సంఘం అధ్యక్షులు పర్వతగిరి ప్రశాంత్ శాస్త్రి

**సూర్య ఎండపల్లి**



అర్చకుల సంక్షమానికి , సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ధూప దీప నైవేద్య ఆలయాల్లో పూజలు చేస్తున్న అర్చకుల నూతన కార్యవర్గ అధ్యక్షులు పర్వతగిరి ప్రశాంత్ శాస్త్రి తెలిపారు, వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీరామ భక్తాంజనేయ స్వామి ఆలయం నందు ఉమ్మడి మండల ధూప దీప నైవేద్య అర్చకుల సమావేశం మంగళవారం జరిగింది, ఈ సమావేశంలో అర్చకులు అందరూ కలిసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది, నూతన కార్యవర్గ అధ్యక్షులుగా పర్వతగిరి ప్రశాంత్ శాస్త్రి ఉండేడ ,ఉపాధ్యక్షులుగా ఉట్నూరి గణేష్ చార్యులు కొత్తపేట, కార్యదర్శిగా తిప్పర్తి భూమయ్య చార్యులు బీర్సాని, కోశాధికారిగా పదిరే నారాయణ జగదేవ్ పేట, సహాయ కార్యదర్శిగా సింహాచలం నరేష్ శాఖాపూర్, ముఖ్య సలహాదారుగా ఎనగందుల సత్యనారాయణ, పైడిపల్లి, లతో కలిసి నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా నూతన కార్యవర్గం సభ్యుల సమక్షంలో పలు అంశాలు చర్చించడం, తోపాటు ప్రతి సమావేశానికి సకాలంలో అర్చకులు అందరూ హాజరగుట అలాగే ముక్తేశ్వర స్వామి దేవాలయం నందు ఎ ,వంశీకృష్ణ శర్మ నూతన సభ్యత్వం తీసుకోవడం గురించి, హాలు అంశాలు చర్చించి రెండు సంవత్సరాల కాలానికి నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగిందని, అర్చకుల సంక్షమానికి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.

# భవన నిర్మాణానికి కోటిన్నర నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే.

## -కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్ తిరుపతి రెడ్డి, డైరెక్టర్లు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం (ఏఎంసీ) నూతన భవన నిర్మాణానికి కోటిన్నర నిధులు మంజూరైనట్లు మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి తెలిపారు. మంగళవారం వ్యవసాయ కార్యాలయంలో ఏఎంసి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మార్కెట్ కార్యదర్శి ప్రేమ్ కుమార్ మార్కెట్ ఆదాయ వ్యయంపై వార్షిక నివేదిక చదివి వినిపించారు. ఇన్నాళ్లు అద్దె భవనాల్లో కార్యాలయాన్ని నిర్వహించుకున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు ప్రత్యేక చొరవతో స్వంత భవనాన్ని ఏర్పాటు చేసుకోబోతున్నందుకు ఎమ్మెల్యేకు రైతుల పక్షన రుణపడి ఉన్నామని చైర్మన్ తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. త్వరలో నూతన భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రాంభించేందుకు ఏర్పాటు చేస్తామన్నారు. చైర్మన్ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో అతిథులందరికీ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, డిఎంవో ప్రవీణ్ రెడ్డి, ఏవో నాగార్జున, డిటి గర్రెపల్లి శంకర్ గౌడ్,ఏఎంసి వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, సర్పంచు లు బంగారి రమేష్, కొత్తూరి లక్ష్మ- మొండయ్య ,కార్యదర్శి ప్రేమ్ కుమార్, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మాజీ ఎంపిటిసి చలిగంటి రామచంద్రం, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఖనిలో సింగరేణి కంపెనీ స్థాయి హాకీ పోటీలు ప్రారంభం

## - హాకీ క్రీడకు మరింత ప్రాచుర్యం తీసుకురావాలి - సింగరేణి ఆర్జీ-1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలోని సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో మంగళవారం వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి కంపెనీ స్థాయి హాకీ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ హాజరై జెండా అవిష్కరణ చేసి టాస్ వేసి హాకీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి స్థాయి హాకి వార్షిక క్రీడా పోటిల్లో మంగళవారం రామగుండం ఏరియా-1, 2, కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాల జట్లు తలపడునున్నట్లు చెప్పారు. ఈ పోటీల్లో మందమర్రి, బెల్లంపల్లి, శ్రీరాంపూర్, ఆర్జీ-3 భూపాలపల్లి, మణుగూరు, ఇల్లందు ఏరియాల కు చెందిన జట్లు పాల్గొనున్నట్లు చెప్పారు. ఈ టోర్నమెంటు క్రీడా స్ఫూర్తిని మరింత బలోపేతం చేయాలని, చూడచక్కని హాకీ క్రీడకు మరింత ప్రాచుర్యం తేవాలని ఆకాంక్షంచారు ఆకాంక్షంచారు. ఈ పోటీలను సింగరేణి సంస్థ నిర్వహిస్తుండటం గొప్ప విషయమని, ఇందులో పాల్గొనే జట్లకు శు భాకాంక్షలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఇందులో గెలుపొందిన వారికి ఫైనల్స్ నిర్వహించి కోల్ ఇండియా కు పంపడం జరుగుతుందని జిఎం లలిత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా హాకీ పోటీల్లో కోల్ ఇండియా స్థాయిలో రాణించి ఉత్తమ ప్రతిభ కనపరచిన సీనియర్ హాకీ క్రీడాకారులను జిఎం సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఎస్ఓటు జిఎం్ .చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధులు పెరుమాళ్ళ శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ కార్యదర్శి హనుమంతరావు, ఎక్స్ప్లోరేషన్, ఎక్స్ప్లోరేషన్ డిజిఎం రమేష్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులతో పాటు అన్ని ఏరియాల క్రీడా సూపర్ వైజర్ లు జాన్స్ వెస్లీ, సి.హెచ్.అశోక్, పర్స శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, హెచ్.రమేష్, కో-ఆర్డినేటర్ సామల సత్యనారాయణ తో పాటు అన్ని ఏరియాల హాకీ క్రీడాకారులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అంగారక చతుర్థి వేడుకలు

## - గణనాథునికి ఘనంగా పూజలు నిర్వహించిన భక్తులు

**సూర్య మంథని**

ప్రతి నెలలో పౌర్ణమితి తర్వాత వచ్చే చవితి తిథిని సంకష్టహర చతుర్థి గా పరిగణిస్తారు. ముఖ్యంగా మంగళవారం రోజున వచ్చిన చతుర్థి కి అంగారక చతుర్థిగా ఎంతో విశిష్టత కలిగి ఉంది. మంథని పట్టణంలోని శ్రీ విఘ్నేశ్వర ఆలయంలో అంగారక చతుర్థి వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుండి చంద్రోదయం సమయం వరకు భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఈ సందర్భంగా భక్తులు ఆలయాన్ని శోభాయ మానంగా అలం కరించారు.శ్రీ గణనాథుని పూజిస్తే అంతా శుభం జరుగుతుంది. అంగారక సంకష్టహర చతుర్థి సందర్భంగా మంగళవారం గణనాథుని ఆల యాలు భక్తులతో కిటకిటలాడాయి. దైనందిన జీవితంలో మానవులు ఎదుర్కొంటున్న సమ స్యలన్నీ సంకష్టహర చతుర్థి దీక్షతో తొలగిపోతాయని శాస్త్రాల్లో చెప్పబడింది. కొత్తగా



చతుర్థి దీక్ష తీసుకునేవారు అంగారక చతుర్థి రోజున దీక్ష తీసుకోవడం ఎంతో శ్రేయస్కారం. ప్రతి మనిషి తన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను అధికమించడానికి సంకష్టహర చతుర్థి రోజున ఉపవాస దీక్ష చేపట్టడం అనాదిగా పాటిస్తున్న నియమం. సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజించి ప్రదక్షణాలు చేసి మోదకులు, ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. పుష్య మాసంలో వచ్చిన అంగారక చతుర్థి ఎంతో విశిష్టమైనది. మంథని పట్టణంలోని శ్రీ గణపతి దేవాలయంలో సిద్ధి, బుద్ధి సమేతంగా కొలువుతీరి ఉండడం ఎంతో విశిష్టత కలిగినది. గణపతికి ఇష్టమైన వారం మంగళవారం, అలాగే నవగ్రహాల్లోని కుజ గ్రహ దోషం పోవాలన్న మంగళవారం వచ్చే అంగారక చతుర్థి రోజున ఁఓం గం గం గణపతియై నమః అని స్మరిస్తూ ఈరోజున ఉపవాస దీక్ష స్వీకరిస్తే జీవితంలో ఎదుర్కొంటున్న విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ రోజున చంద్రోదయం అనంతరం భోజనం చేయడం ఈ దీక్షలో ప్రధానంగా చెప్పుకోవచ్చు. ఆలయ పూజారి పల్లి రాము భక్తుల సౌకర్యార్థం దేవాలయంలో అన్నిరకాల ఏర్పాట్లు చేశారు.



## వైభవంగా ఆల్ఫోర్స్ లో సంక్రాంతి సంబరాలు

**సూర్య - సుల్తానాబాద్**

భారతదేశంలో పురాతన కాలం నుంచి వస్తున్న సంస్కృతి సంప్రదాయాలను అనుసరిస్తూ ఆదరించాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో అంగరంగ వైభవంగా ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ ఐక్యతకు చిహ్నంగా మూడు రోజుల పాటు జరుపుకునే సంక్రాంతి పండుగకు ప్రత్యేక విశిష్టత ఉందన్నారు. పాడి పంటలు సమృద్ధిగా పండి రైతుల ఇండ్లలో సంతోషం వెల్లివిరియాల అని ఆకాంక్షంచారు కనుమరుగవుతున్న పండుగలను పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు ప్రతి పండగల యొక్క విశిష్టతను తెలియజేస్తూ పూర్వ వైభవాన్ని తెస్తున్నామన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, తుపాకి రాముని మాటలతో పాటు, ముగ్గులు, గొబ్బెమ్మలు, భోగిమంటలు, గాలిపటాలు, పిండివంటలు, పల్లెటూరి వాతావరణం ఎంతో ఆకర్షణగా నిలిచాయి. భోగిమంటల చుట్టూ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు

## సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై సమీక్ష

**సూర్య - సుల్తానాబాద్**

మండలంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో తహసీల్దార్ యండి. భషీరోద్దీన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 28 నుండి సుల్తానాబాద్ మండలం లోనీ నీరుకుళ్ళ, నారాయణపూర్ గ్రామాల్లో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పై సంబంధిత అధికారులకు తగు సూచనలు జారీ చేసారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం త్రాగు నీరు, పారిశుధ్యత, రహదారి, పార్కింగ్, నిరంతర విద్యుత్ సౌకర్యం, మెడికల్ టీమ్, పోలీస్ భద్రత, ఇతర సౌకర్యాల పై అధికారులకు చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో దివ్య దర్శన్ రావ్, ఎస్సై చంద్ర కుమార్ , విద్యుత్ శాఖ ఇంజనీర్ సైఫ్ ఆలీ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ శ్రీకాంత్, ఆర్ అండ్ బి అధికారులు ఏఈ గుణశేఖర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ సచిన్, మెడికల్ ఆఫీసర్ ఉదయ్, అబ్కారీ ఎస్సై చిరంజీవి, దేవాదాయ శాఖ అధికారి శంకర్, మున్సిపల్ మేనేజర్ అలీ ముద్దిన్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## లక్ష్మ గణపతి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మోట్లపల్లి శ్రీ లక్ష్మ గణపతి సుబ్రహ్మణ్యేశ్వర సీతారామచంద్ర దేవాలయం లో భౌమ చతుర్థి అంగారక చతుర్థి సందర్భంగా శ్రీ లక్ష్మ గణపతి స్వామివారికి మోట్టపల్లి గ్రామ సర్పంచ్ తులా మనోహర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి,అమ్మవారికి నూతన వస్త్రాది అలంకారం, ప్రత్యేక పూజలు, అభిషేకాలు,అర్చనలు, జలాభిషేకం, పూలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు సతీష్ శర్మ దేవాలయ చైర్మన్ దొమ్మటి రవి, గ్రామస్తులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆరేపల్లి గ్రామంలో విద్యుత్ ప్రజాబాట.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్య శ్రీరాంపుల్ మండలం ఆరేపల్లి గ్రామంలో మంగళవారం విద్యుత్ అధికారులు ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని విద్యుత్ సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. స్థానిక చిన్నపాటి సమస్యలను పరిష్కరించిన అధికారులు మిగతా సమస్యలను వెంటనే పరిష్కరించడానికి కుర్భీ చేస్తామన్నారు. లూజు వైర్లు బిగించడం, వంగిన స్తంభాలను సరి చేయడం, ట్రాన్స్ఫార్మర్ ల వద్ద మరమ్మతులు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏడీఈ టి రవీందర్, ఏ ఈ శ్రీనివాస్, సిబ్బంది, గ్రామ సర్పంచ్ గరిడే లక్ష్మ-అశోక్, ఉపసర్పంచ్ లోమీట రమ్య-మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బొందలగడ్డను అక్రమంగా దున్నేశారు...

### - గౌడ సంఘం నాయకుల ఆగ్రహం

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని తురుకలమద్దికుంట గ్రామంలో గౌడ సంఘం కు కేటాయించిన బొందల గడ్డ ను అక్రమంగా దున్నేశారని గౌడ సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం గౌడ సంఘం శ్మశాన వాటిక కోసం అఫ్జల్ పాషా దగ్గర సర్వే నం. 538/3 లో 7 గుంటల భూమి కొనుగోలు చేశామని తెలిపారు. పహాని లో పట్టా కూడా పొందినాము, కానీ 6 నెలల క్రితం కోర్టు నుండి నోటీసు పంపారు. ఇంజెక్షన్ ఆర్డర్ ఉందని దౌర్జన్యంగా భూమి దున్నుతున్నారు. ఇంతకు ముందు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే పోలీసులు పెద్దమనుషుల సమక్షంలో భూమి దున్నవద్దని హెచ్చరించారు. కానీ మళ్ళీ మంగళవారం మళ్ళీ ట్రాక్టర్ తో దున్నుతుండగా గౌడ సంఘం ఆధ్వర్యంలో అడ్డుకున్నారని తెలిపారు.

## రోడ్డు నిబంధనలు పాటించాలి ...

### - ఆర్ టి ఓ రంగారావు

**సూర్య - పెద్దపల్లి రూరల్**




వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించాలని ఆర్ టి ఓ రంగారావు అన్నారు. రోడ్డు భద్రతా ఉత్సవాల్లో భాగంగా మండలం లోని పెద్దకల్వల నోబెల్ హైస్కూల్ విద్యార్థులకు రోడ్డు భద్రత పై వివరించారు. ఈ సందర్భంగా ఆర్టిఓ రంగారావు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రు లకు ద్విచక్ర వాహనంపై హెల్మెట్ ధరించడం, ఫోను మాట్లాడుతూ వాహనం నడపరాదని, కారు నడుపుతున్న సమయంలో సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించేలా వివరించాలని అన్నారు . రోడ్డు ప్రమాదంలో ఎవరైనా చనిపోతే ఆ కుటుంబం ఎదురుకునేటువంటి సమస్యలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఐ లు మసూద్ అలీ, శివ, స్వప్న, కరస్పాండెంట్ మోహన్ రాజా, హెడ్మాస్టర్ ప్రణీత, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల రెండవ రోజు ఎన్ఎస్ఎస్ శిబిరం...

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని రంగాపూర్ గ్రామంలో గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల రెండవ రోజు ఎన్ ఎస్ ఎస్ శిబిరం పలు కార్యక్రమాలు చేశారు. శాతవాహన యూనివర్సిటీ, (కరీంనగర్) ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మనోహర్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పర్సనాలిటీ డెవలప్మెంట్ క్యారెక్టర్ బిల్డప్ చేసుకోవాలని అన్నారు. మన వేషధారణ, మాట్లాడే విధానం మారుతాయని, పెద్దలపట్ల వినయ విధేయత కలిగి ఉండాలని మనలో ఉన్న చెడును అంతమొందించి మంచి వైపు పయనిస్తూ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ జెండాని ఆవిష్కరించి ర్యాలీ ప్రారంభించారు. మధ్యపానం,గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు యువత ఏ విధంగా బానిసలు అవుతున్నారో తెలియజేస్తూ మత్తు పదార్థాలను విడానా డాలని నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జడ్పీ హైస్కూల్ ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం పీ.శారద , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎంఎసమద్. అధ్యాపకురాలు ఎన్.ఆమని పాల్గొన్నారు.

## సేవలకు సన్మానం

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని హనుమంతుని పేట గ్రామానికి చెందిన పల్లె శాంతిరాజును పెద్దపెల్లి జిల్లాకు చెందిన పాస్టర్లు ఘనంగా సన్మానించారు. పెద్దపల్లి పట్టణ, మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బిషప్ అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం రంగంపల్లిలోని బెతస్థ ప్రార్థనా మందిరంలో ప్రార్థన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లె శాంతిరాజ్ పాస్టర్ గా, పత్రిక సంపాదకీయునిగా కొనసాగుతూ..సామాజిక కార్యక్రమాలు చేయడం అభినందనీయమని బిషప్ అన్నారు. కుల మతాలకు అతీతంగా మానవత్వంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తులకు, ఆయా ఆపరేషన్ సమయలలో ఇప్పటికి 24 సార్లు పల్లె శాంతిరాజ్ రక్తదానం చేయడం యువతకు ఆదర్శనీయమని పాస్టర్ కృపారావు అన్నారు. రాష్ట్రంలో పెద్దపెల్లి జిల్లా మరింత అభివృద్ధి దిశగా ముందుకు పోవాలని పాస్టర్లు అందరూ ప్రార్థనలు చేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పాస్టర్లు ప్రార్థిస్తూ.. కేకును కట్ చేశారు.ఈ కార్యక్రమంలో.. పాస్టర్స్ ప్రభాకర్, ప్రసాద్, డిఎల్ డేవిడ్, నతానియేలు, ఐజాక్, చందర్పాల్, జాన్ కిరణ్, రమేష్ స్టీఫెన్, తిమోతి, నాగేశ్వరరావు, డేవిడ్, రాబర్ట్, అరుణ్ కుమార్, రమేష్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మ నగర్ ఆర్అండ్ఆర్ సైట్‌లో మౌలిక వసతుల కొరతపై కలెక్టర్ పరిశీలన

## - ప్రత్యక్షంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మ నగర్ ఆర్అండ్ఆర్ కాలనీలో నెలకొన్న మౌలిక వసతుల కొరతపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం పరిశీలన జరిపారు. రామగుండం కోల్ మైన్ విస్తరణకు సంబంధించి ఇటీవల నిర్వహించిన మెగా పబ్లిక్ హియరింగ్‌లో లక్ష్మ నగర్ అభివృద్ధిపై తీవ్ర స్థాయిలో వచ్చిన అభ్యంతరాల నేపథ్యంలో, కలెక్టర్ స్వయంగా కాలనీని సందర్శించి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిసెంబర్ 19న నిర్వహించిన మెగా కోల్ మైన్ ప్రజాభిప్రాయ సేకరణలో రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు లక్ష్మ నగర్ ఆర్అండ్ఆర్ ప్లాట్లలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మైనింగ్ విస్తరణ కోసం భూములు కోల్పోయిన నిర్వాసితులకు కేటాయించిన ఆర్అండ్ఆర్ కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం సంబంధిత అధికారులతో కలిసి కాలనీని పరిశీలించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా లక్ష్మ నగర్ కాలనీ వాసులు తమ గోడును వెల్లబోసుకున్నారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా లేనందున మురుగు నీరు ఎక్కడికక్కడ మురికి కుంటలుగా ఏర్పడడంతో ఆరోగ్య సమస్యలకు దారి తీస్తోందని తెలిపారు. కాలనీలో అంతర్గత రోడ్లు నిర్మించకపోవడంతో వర్షాకాలంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోతు న్నాయని, తాగునీటి పైప్లైన్ వ్యవస్థ లేక రోజు వారీ అవసరాలకు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోయారు. లక్ష్మ నగర్ అభివృద్ధి కోసం ఇటు ప్రభుత్వానికి, అటు సింగో ణి యాజమాన్యానికి పలుమార్లు వినతిపత్రాలు, విజ్ఞప్తులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి పనులు ప్రారంభం కాకపోవడం తమను తీవ్ర నిరాశకు గురి చేసిందని కాలనీవాసులు పేర్కొ న్నారు. నిర్వాసితుల పునరావాసం అనేది కేవలం ప్లాట్లు కేటాయించడమే కాకుండా, సంపూర్ణ మౌలిక వసతులు కల్పించి గౌరవప్రదమైన జీవనానికి మార్గం సుగమం చేయాలని వారు స్పష్టం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణలో లేవ నెత్తిన అంశాలపై సుదీర్ఘంగా విచారణ చేపట్టి, లక్ష్మ నగర్ ఆర్అండ్ఆర్ కాలనీ అభివృద్ధిలో ప్రభుత్వ శాఖలు, సింగరేణి సంస్థ సంపూర్ణ బాధ్యతతో వ్యవహరించాలని కాలనీవాసులు ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్‌ను వేడుకున్నారు. సమస్యలు పరిష్కరించకుండా మైనింగ్ విస్తరణకు అనుమ తులు ఇవ్వడం అన్యాయమని, ముందుగా ఆర్అ ండ్ఆర్ కాలనీల అభివృద్ధి పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సర్పంచ్ వనం రామచందర్ రావు, తహసీల్దార్ పర్ణంది సుమన్, సింగరేణి ఎస్టేట్ మేనేజర్ కలవేన ఐలయ్య, ఎన్విరాన్‌మెంట్ ఏజీఎం పార్థిరెడ్డి రాజిరెడ్డి, సివిల్ డీజీఎం బి. రాజేంద్ర కుమార్, వార్డు సభ్యులు బత్తిని ప్రశాంత్,పున్నశీ.మనీ తేజ, కండే పోచం, బత్తిని రాజమణి రమేష్, జుట్టు యశోద, తన్నీరు ప్రదీప్, సూత్రం శ్రీధర్, సందే వేన కుమార్, బోగే సతీష్, అల్వాల రాజయ్య, గుగ్గిళ్ళ సోమయ్య, ఇజ్జగిరి సంపత్, బొజ్జపల్లి శ్రీ సాయి, బైరంగుల యాదగిరి, పిట్ల శేఖర్, ఏత్తడి నరసయ్య, ఏకు రవీందర్, బండారి మల్లేష్, రామిళ్ళ కృష్ణ, అమరగొండ శ్రీనివాస్, కొండం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో యూరియా

## - మండల వ్యవసాయ అధికారి ఎం ఉమాపతి.

**ఎలిగేడు సూర్య**



ఎలిగేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు రైతులకు యూరియాను, బుకింగ్ యాప్ ద్వారా ఎలా పొందాలో మండల వ్యవసాయ అధికారి ఉమాపతి రైతులకు వివరించారు. ఎరువుల బుకింగ్ యాప్ ద్వారా రైతుల పంటకు కావాల్సిన యూరియాని బుకింగ్ చేసుకుని సంబంధిత డీలర్ వద్ద యూరియాను పొందాలన్నారు. ప్రస్తుతానికి మండలంలో 1800 బస్తాల యూరియా అందుబాటులో ఉన్నాయన్నారు. ఒక ఎకరం ఉన్న రైతుకి ఒకే దఫాలో మూడు బస్తాలు, 2 ఎకరాల నుండి 5 ఎకరాల వరకు ఉన్న రైతుకి రెండు దఫాలలో, 5 నుంచి 10 బస్తాలు ఎకరాల వరకు ఉన్న రైతుకి మూడు దఫాలో, 10 ఎకరాల పైన ఉన్న రైతుకి నాలుగు దఫాలలో యూరియా ఇవ్వబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సురేష్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# బొంపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ పల్లెబాట....

**సూర్య - పెద్దపల్లి రూరల్**



విద్యుత్ శాఖ పల్లెబాట కార్యక్రమంలో భాగంగా మండలం లోని బొంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద విద్యుత్ సరఫరా లో సమస్యలు స్వీకరించారు. గ్రామస్తులు మరియు పాలకవర్గం గ్రామంలో గల విద్యుత్ సమస్యలను సంబంధిత అధికారులకు నివేదించారు. ఆలాగే స్తంభాల వద్ద లూజు వైర్లు లేకుండా సరిచేయాలని గ్రామస్థులు విద్యుత్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ రవి చందర్, సబ్ ఇంజనీర్ సతీష్, అసిస్టెంట్ లైన్మెన్ బిక్షపతి, పంచాయతీ కార్యదర్శి సంపత్,ఉప సర్పంచ్ పంబాల రాజు, మరియు పాలకవర్గం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాప్యం లేకుండా సిఎంపిఎఫ్ సేవలు

## - కమిషనర్ డా:.గోవర్ధన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



జాప్యం లేకుండా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సేవలను ఉద్యోగులకు అందించేందుకు కృషి చేస్తున్నామని సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ డా:.గోవర్ధన్ అన్నారు. మంగళవారం జిఎం కార్యాలయం నందు సంబంధిత అధికారులు, ఉద్యోగులతో ‹ప్రయాస్› ఐదవ షెడ్యూల్ లో భాగంగా సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ముందుగా కమిషనర్ ఎన్ సి డబ్ల్యుఎ ఉద్యోగుల రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ 241 పిపిఓ ఆర్డర్స్ ను రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు కు అందజేశారు. ఈ సందర్భంగా సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ డా: గోవర్ధన్ మాట్లాడుతూ సిఎంపిఎఫ్ లావాదేవీలు అన్ని (సి-కేర్స్) పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నాయన్నారు. ఉద్యోగులు ఎలాంటి మధ్యవర్తులు లేకుండా సిఎంపిఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చని తెలిపారు. పెండింగ్ లోఉన్న సిఎంపిఎఫ్క్లెయిమ్స్, రివైజ్డ్ పెన్షన్ తదితర అంశాలపై చర్చించారు, ఉద్యోగుల సందేహాలకు సమాధానం ఇచ్చారు. పెన్షన్ సీఎంపిఎఫ్ దరఖాస్తులు పెండింగ్ ఉండకుండా చర్యలు చేపట్టామన్నారు. జీరో పెండింగ్ స్థాయికి తీసుకువచ్చేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలని చెప్పారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగుల సీఎంపిఎఫ్ వివరాలను చూసే సిబ్బంది సీఎంపిఎఫ్ అధికారులతో సమన్వయంతో పనిచేయాలని, ఉద్యోగుల ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్ లేకుండా చూడాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివైపీఎం వి.సునీల్ ప్రసాద్, సీనియర్ పిఓ పి.రాజేశం, ఫైనాన్స్ అధికారి భరత్, సిఎంపిఎఫ్ సిబ్బంది కామేశ్వర రావు, లలిత, అనిత, మనోహర్, ప్రదీప్ రెడ్డి తో పాటు వివిధ గనుల సంక్షమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీపీగా దూడం వెంకటసాంబమూర్తి నియామకం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపెల్లి సీనియర్ సివిల్ జడ్జి మరియు అసిస్టెంట్ సెషన్స్ కోర్టుకు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్(ఏపీపీ)గా సీనియర్ నాయ్యవాది దూడం వెంకట సాంబమూర్తి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం తరుపున పోలీస్ క్రిమినల్ కేసుల్లో వాదనలు వినిపించనున్నారు. ప్రభుత్వ ప్రయోజనాల పరిరక్షణకు అనుగుణంగా న్యాయపరమైన వ్యవహారాల్లో తగిన చర్యలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయ రమణారావు, గోపగాని సారయ్య గౌడ్, నూగిళ్ళ మల్లయ్య, పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు లకిడి భాస్కర్, బార్ సీనియర్ మరియు తోటి న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు.

# హరిత సేనలో మొక్క నాటిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య ..

**సూర్య బోయినపల్లి..**



మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా బోయినపల్లి మండలం స్థబంపల్లి గ్రామంలోనీ శ్రీ సాయి బాబా ఆలయంలో పూజలు నిర్వహించి తదనంతరం ఆలయ ఆవరణలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మొక్క నాటిన బోయినిపల్లి మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా పుట్టిన రోజు సందర్భంగా మా బోయినపల్లి ముద్దు బిడ్డ జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన పర్యావరణ పరిరక్షణలో భాగంగా భావితరాల భవిష్యత్తు కోసం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమాన్ని చేపట్టి కోట్లాది మొక్కలు నటించారు అందులో భాగంగా ప్రతి సంవత్సరంలేనే ఈరోజు కూడా ఆలయ ఆవరణలో మొక్క నాటడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, దేశాయ్ పల్లి గ్రామ సర్పంచ్ నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, కోరెం గ్రామ సర్పంచ్ మాధవి ఆనంద్ ,బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, స్తంభంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అక్కనపల్లి కర్ణాకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కన్నం సాగర్, సంజీవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గురజల కోటి బోయిని రాజు, బుర్ర పూర్ణ చందు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ పాల్గొన్నారు.

# హెూం గార్డ్ దేవయ్య కుటుంబానికి అండగా ఉంటాం

## - జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

**సూర్య తంగళ్లపల్లి**



తంగనపల్లి మండలం బద్దెనపల్లి గ్రామానికి చెందిన దేవయ్య 26 సంవత్సరాలు పోలీస్ శాఖలో విధులు నిర్వహించిన దేవయ్య మరణం తీరని లోటుని జిల్లా ఎస్పీ అన్నారు.సోమవారం రోజున విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో సిరిసిల్ల బైపాస్ ప్రాంతంలోని క్రషర్ వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించిన దేవయ్య అంత్యక్రియలలో పాల్గొని దేవయ్య పార్తివదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.స్వర్గస్తులైన దేవయ్య కు భార్య,నాలుగురు పిల్లలు ఉన్నారు.పోలీసు వ్యవస్థకు హెూం గార్డ్ దేవయ్య మరణం తీరని లోటుని, బాధిత కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఎస్పీ గారి వెంట డిఎస్పీ నాగేంద్రచారి,సి.ఐ లు నాగేశ్వరరావు,రవి,మొగిలి, ఆర్.ఐ మధుకర్,యాదగిరి, రమేష్,ఎస్.ఐ ఉపేంద్రచారి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన ఏపిఎ జిఎం నాగేశ్వరరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను మంగళవారం ఆర్జీ-3 ఇంచార్జ్, ఏపీఏ జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందించి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పర్నంది సుమన్, సివిల్ డీజీఎం బి. రాజేంద్రప్రసాద్, ఎస్టేట్ మేనేజర్ కలవేన ఐలయ్య, జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ చందుపట్ల మణిదీప్ రెడ్డి పాల్గొన్నారు.

# శ్రీ హనుమాన్ ఆటో డ్రైవర్స్, ఓనర్స్ యూనియన్ అధ్యక్షులుగా మల్లేష్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని శ్రీ హనుమాన్ ఆటో డ్రైవర్స్ ఙ ఓనర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు పివిరావు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మెదగోని మల్లేష్, ఉపాధ్యక్షులు బొంకూరి మహేష్, కోశాధికారి బుర్ర రాజశేఖర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ పాల్గొన్నారు.

# గాజుల బావి నూతన మోటార్ బిగింపు.

## - సర్పంచ్ శ్రీనివాస్..

**సూర్య బోయినపల్లి..**

మండలం తడగొండ గ్రామ గాజుల బావి మోటార్ పాడైపోయినా విష యం తెలుసుకున్న సర్పంచ్ ఊరి ప్రజలు నీటితో ఇబ్బందులు పడకూడదు అని నూతన మోటార్ తీసుకువచ్చి బావికి బిగించి గ్రామములో నీటి సమస్య లేకుండా చూస్తానని ఈ సందర్భంగా సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



# గ్రామపంచాయతీ నూతన పాలక వర్గ సభ్యులకు ఘన సన్మానం

**ఎండపల్లి, సూర్య**




మండలంలోని గుల్లకోట గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన గ్రామపంచాయతీ పాలక వర్గాన్ని ప్రాథమిక పాఠశాల గుల్లకోట ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సర్పంచిగా ఎన్నికైన గొల్లపల్లి మల్లేశం గౌడ్ మాట్లాడుతూ భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి గుల్లకోట గ్రామపంచాయతీ పక్షన పూర్తి సహకారం అందిస్తామని అదనపు తరగతిగది మూత్రశాలలు కాంపౌండ్ వాల్ పాఠశాల రక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తానని,తెలుపుతూ, క్రమశిక్షణ లో, పాఠశాల ఆవరణంలోని వన సంరక్షణ లో పాఠశాల వాతావరణం చక్కగా పరిశుభ్రంగా ఉందని,ప్రాథమిక స్థాయి విద్యార్థులు అయినప్పటికీ విద్యార్థులు చక్కగా సందర్భానుసారంగా ఉపన్యసిస్తున్నారని, పరిశు భ్రత ఎక్కడా చూడలేని విధంగా అందంగా ఉందని కొనియాడారు, అనంతరం ఉపాధ్యాయ బృందం సర్పంచ్ గొల్లపల్లి మల్లేశం గౌడ్ ఉపసర్పంచ్ అరిగెల జయమ్మ వార్డు సభ్యులు చేనెల్ల వేణు పాలకుర్తి తిరుపతి మడ్డి సౌజన్య గొల్లపెల్లి నాగలక్ష్మ బిసగోని అంజలి గౌరీ చంద్రమౌళి జైనపురం తిరుపతి ఓరగంటి లావణ్య లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కన్వీనర్ ఓర్పుల లావణ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎస్ రమాదేవి వి ప్రశాంత్ ఎన్ నరేష్ కుమార్ కే కృష్ణారెడ్డి ఎన్ శ్రీలత ప్రాథమిక తరగతి శిక్షకురాలు శిరీష పాల్గొన్నారు.

## ఎమ్మార్వో చేతుల మీదుగా సూర్య 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల తహసిల్దార్ దాసరి రాజమల్లు చేతుల మీదుగా సూర్య 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మన చుట్టూ జరుగుతున్న సంఘటనలను ప్రజలకు అక్షర రూపంలో తెలియజేస్తూ ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న పత్రికలు, ఆరోగ్య ఆర్థిక విద్యా సమాచారంతో పాటు ప్రజలను చైతన్యవంతం చేయడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల ఉప సర్పంచు ల ఫోరం అధ్యక్షుడుగా అన్నారపు నర్సయ్య

**సూర్య - కథలాపూర్**

మండల ఉప సర్పంచు ల ఫోరం అధ్యక్షుడుగా పోతారం గ్రామానికి చెందిన అన్నారపు నర్సయ్య సుమంగళ వారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 11 గ్రామాల ఉప సర్పంచు లు సమావేశమై నన్ను ఫోరం అధ్యక్షుడుగా , ఉపాధ్యక్షుడుగా ఇప్పపల్లి గ్రామానికి చెందిన చెన్నవేణి సుజాత - రంజిత్ ను ఎన్నుకు న్నారని తెలిపారు. ఈ సమావేశంలో తక్కళ్ల పల్లి - కసాడి గంగాధర్, గంబీర్ పూర్ - గండి తిరుపతి, అంబారీ పేట - కరిపే సత్యం, చింతకుంట - పోక తోట లింబద్రి, రాజారాం తండా - లకవత్ రాజేందర్ ,సిరికొండ - చిటుకూరి మల్లయ్య, దూలురు - శ్రీకాంత్, కలిగోట - మధు ,భూషణ్ రావు పేట - పోచయ్య లు పాల్గొన్నారు.

## టి.ఆర్.పి జిల్లా యూత్ అధ్యక్షుడు తిరుపతి కి పూసల సంఘం సన్మానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా టి.ఆర్.పి యూత్ అధ్యక్షుడు గుడ్ల తిరుపతి ని పూసల సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. పూసల కుల సామాజిక వర్గానికి టి.ఆర్.పి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఈ పదవి ఇచ్చినందుకు కుల సామాజిక వర్గం తరపున మల్లనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తిరుపతి మాట్లాడుతూ పార్టీకి అంకిత భావంతో పని చేస్తూ రాబోయే ఎన్నికల్లో విజయకేతనం ఎగరేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఆర్.పి జిల్లా అధ్యక్షుడు సాయిని పాపన్న, టౌన్ అధ్యక్షుడు కోలగని శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర పూసల సంఘం ఉపాధ్యక్షుడు పన్నీరు సతీష్, పన్నీర్ వేణు, మధ్యవెని మురళి, శేని కిషన్, గుడ్ల నడిపి వెంకటి, గుడ్ల చిన్న వెంకటి, గుడ్ల ప్రకాష్, కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సెలవులలో పాసిటీ బిల్డింగ్ శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలి

**- పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



వేసవి సెలవులలో పాసిటీ బిల్డింగ్ శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ నాయకులు కోరారు. గత వేసవి సెలవులలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విషయాల వారి గా ఐదు రోజుల పాసిటీ బిల్డింగ్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రిసోర్స్ పర్సన్ లకు థమాషా పద్ధతిలో సంపాదిత సెలవులు మంజూరు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాముకి పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పూటూరి మహేశ్ వినతి పత్రం అందజేశారు

## కట్టెల పొయ్యి కాలం చెల్లింది.

**-సర్పంచ్ జ్యోత్స్న శ్రీనివాస్.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం వర్కర్లకు ఇకనుండి కట్టెల పొయ్యి కాలం చెల్లిందని సర్పంచ్ యాదగిరి జోత్స్న- శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం జాఫరా?న్పేట్ గ్రామంలో కలెక్టర్ పంపించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గ్యాస్ సిలిండర్ స్టవ్ అందించారు. గత కొన్ని ఏళ్లుగా మధ్యాహ్నం భోజనం వర్కర్లు కట్టెల పొయ్యితో తీవ్ర ఇబ్బందులు పడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్యాస్ స్టవ్ సిలిండర్ అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రావణి -శ్రావణ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శంకర్, పాఠశాల ఉపాధ్యాయులు, మధ్యాహ్నం భోజన వర్కర్లు పాల్గొన్నారు.

## గ్యాస్ బండలు, స్టవ్ లపంపిణీ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామంలోని ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం వంట కోసం కలెక్టర్ పంపించిన గ్యాస్ బండలు, స్టవ్ లను గ్రామ సర్పంచ్ పోషాల శైలజ-సదానందం పంపించేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం నిర్వాహకులకు కట్టెలు తీవడము, మంట పొగ లేకుండా ఇబ్బంది తప్పడం ఎంతో సంతోషమన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అనేక సమీకరణాలు చేస్తూ మహిళల సంక్షమం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఉపాధ్యాయులు చల్ల మానస, ఉయ్యాల రాధ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షమానికి కాంగ్రెస్ అండా.

**-మార్కెట్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

మహిళల సంక్షమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గొపగోని సారయ్య గౌడ్ లు అన్నారు. మంగళవారం కాల్వశ్రీరాంపూర్ మండలం అంకంపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచ్ కొత్తూరి లక్ష్మ -మొండయ్య, ఉప సర్పంచ్ తోట కుమార్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణి చేపట్టారు. ఈ కార్య క్రమానికి హాజరైన చైర్మన్ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్, మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ నూతన సంవత్సర డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండ లం మోట్లపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో మంగళవారం మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్, గ్రామ సర్పంచ్ తులా మనోహర్ రావు లు డిటిఎఫ్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గాదర్ల మొండయ్య, డి టి ఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు బి మహేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సరిగోమ్ముల వెంకటరమణ, శ్రీరాంపూర్ హై స్కూల్ ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు కే వెంకటేష్, మోట్లపల్లి హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు కొండ శ్రీధర్ గౌడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యా యులు పులి శ్రీనివాస్ రెడ్డి, హై స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

**సూర్య పెగడపల్లి**



ఎదిగే పిల్లలకు పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సర్పంచ్ వెల్మ బలరాం రెడ్డి అన్నారు. మండలంలోని మద్దులపల్లి గ్రామంలో మంగళవారం అంగన్వాడి కేంద్రం-2లో అక్షరాభ్యాస కార్యక్రమం, గర్భిణీ స్త్రీలకు గుడ్లు, పోషకాహార పదార్థాలను పంపిణీ, మూడు సంవత్సరాల లోపు చిన్నారులకు బాలామృతం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెల్మ బలరాం రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులోనే పిల్లలకు అక్షరాభ్యాసం ద్వారా విద్యకు బలమైన పునాది పడుతుందన్నారు. చదువు పట్ల ఆసక్తి పెరిగితే పిల్లల భవిష్యత్ ఉజ్వలంగా మారుతుందని అన్నారు. గర్భిణీ స్త్రీలు, చిన్నారులు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. పిల్లల ఆరోగ్యం, పోషణ, విద్యలో అంగన్వాడి కేంద్రాల పాత్ర అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ గజ్జల శైలజ అంగన్వాడి ఆయా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తా..కూరపాటి కావ్య

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 32 వార్డులో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థి కూరపాటి కావ్య ఇంటింటికి కూరగాయల పంపిణీ కార్యక్రమానికి శ్రీకరం చుట్టారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 32 వ వార్డు బివై నగర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచే కూరపాటి కావ్య సతీష్ లు ఇంటింటా కూరగాయల పంపిణీ చేపట్టారు. కూరపాటి శ్రీశైలం గతంలో 32 వార్డు నుండి పోటీ చేసి తక్కువ ఓట్లతో ఓటమిపాలైనప్పటికీ కరోనా కష్టకాలంలో ప్రజలకు నిత్యవసర సరుకులతో పాటు కూరగాయలను ఉచితంగా పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 72 మందికి కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయించారు. మరోవైపు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 17 మందికి,29 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించి నిర్మాణం చేస్తున్నారు. రానున్న కౌన్సిల్ ఎన్నికల్లో 32 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో నిలిచే కూరపాటి కావ్యంను ఆదరించి గెలిపించాలని ఈ వార్డుకు సేవ చేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని వడ్డే లింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను ఆమె పరిశీలించారు. ఆశా డే కార్యక్రమంలో పాల్గొని సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కస్తూరి సతీష్, డిపిఓ రవీందర్ ,సిహెచ్ఓ సాగర్ రావు,స్టాఫ్ నర్స్ మౌనిక,ఫార్మసిస్ట్ దీపిక,ల్యాబ్ టెక్నీషియన్ రాజమణి,హెల్త్ అసిస్టెంట్ భూమయ్య,ఆశ కార్యకర్తలు,ఏఎన్ఎంలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భూ సేకరణ కోసం గ్రామ సభలు

**సూర్య పెగడపల్లి**

మండలంలోని దేవి కొండ, ల్యాగలమర్రి, నందగిరి గ్రామాలలో మంగళవారం మిడ్ మానేరు రిజర్వాయర్ లోకి నీరు లాగడం కోసం భూ సేకరణ గ్రామసభల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీ ఆవరణలో జగిత్యాల ఆర్డీవో పులి మధుసూదన్ గౌడ్, డి ఈ నరసింగారావు అధికారులు పాల్గొని కాళేశ్వరం ప్రాజెక్ట్ లింక్ -×× క్రింద శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి రోజుకు 1.10 టి.ఎం.సి. నీటిని అదనంగా మిడ్ మానేరు రిజర్వాయర్ లోకి తక్షణ నీటి నిల్వలు లాగడము కొరకు భూసేకరణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ పనులకు గాను దేవి కొండ గ్రామంలో 48 మంది రైతులు నుండి 16 . 18, ల్యాగలమర్రి లో125 మంది రైతులునుండి విస్తీర్ణం 41.2450, నందగిరిలో 8మంది రైతుల నుంచి విస్తీర్ణం 1.08 భూసేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆనంద్ కుమార్ గ్రామాల సర్పంచులు నామా సురేందర్ రావు, ఎలకటూరి రవి, ధనియాల రజిత సురేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డిడిఎన్ అర్చకుల సంఘం అధ్యక్షులు పర్వతగిరి ప్రశాంత్ శాస్త్రి

**సూర్య ఎండపల్లి**

అర్చకుల సంక్షమానికి , సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ధూప దీప నైవేద్య ఆలయాల్లో పూజలు చేస్తున్న అర్చకుల నూతన కార్యవర్గ అధ్యక్షులు పర్వతగిరి ప్రశాంత్ శాస్త్రి తెలిపారు, వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీరామ భక్తాంజనేయ స్వామి ఆలయం నందు ఉమ్మడి మండల ధూప దీప నైవేద్య అర్చకుల సమావేశం మంగళవారం జరిగింది,

# పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకునేలా చర్యలు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలోని అనాథ, పాక్షిక అనాథ పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఐ.సి.పి.ఎస్ కార్యకలాపాల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ఉన్న అనాథ, పాక్షక అనాథ పిల్లలందరూ తప్పనిసరిగా పాఠశాలల్లో చదువుకునేలా చర్యలు చేపట్టి, పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పాఠశాలల్లో పేరెంట్ టీచర్స్ మీటింగ్ కు సంక్షమ శాఖ తరపున ఎవరైన హాజరయ్యేలా చూడాలని అన్నారు.అనాథ పిల్లల తల్లి తండ్రుల పేరు మీద ఏవైనా ఆస్తులు ఉంటే అన్యాక్రాంతం కాకుండా పిల్లలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా సంక్షమ శాఖ నుంచి వచ్చే అనాథ, పాక్షక అనాథ బాలికల జాబితా ను ఆమోదించి కేజీబీవీల లో, గురుకులాలో సీట్లు కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు.బాలల సదనం లో పిల్లలకు మంచి ఆహారం మేన్యూ ప్రకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. చదువు ముగిసిన అనాథ పిల్లలు ఏం చేస్తున్నారు అనే అంశం ట్రాక్ చేయాలని అన్నారు. అనాథ పిల్లలు ఎవరికైనా ఏ.టీ.సీ. కోర్సులలో ఆసక్తి ఉంటే నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. చైల్డ్ కేర్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు వచ్చే ప్రతి ఫిర్యాదు అటెండ్ కావాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా పిల్లలు భిక్షటన చేస్తూ కనిపించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైల్వే స్టేషన్, దేవాలయాలు, బస్టాండ్, జన సంచారం అధికంగా ఉన్న ప్రాంతాలలో రెగ్యులర్ తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో అనాథ ఆశ్రమాలు, వృద్ధాశ్రమాలను అనుమతి లేకుండా నడపడానికి ఆస్కారం లేదని అన్నారు. రిజిస్ట్రేషన్ చేయకుండా నడిపే ఆశ్రమాలకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో ఐ.సి.పి.ఎస్ కార్యకలాపాల పై అవగాహన కల్పించాలని, అనాథ పిల్లలు, పాక్షక అనాథ పిల్లల, బాల్య వివాహాలు సమాచారం ప్రజల నుంచి మనకు నేరుగా వచ్చేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.జిల్లాలో ఎక్కడ బాల్యవివాహాలు జరగడానికి వీలు లేదని అన్నారు. జిల్లాలో జరిగే ప్రతి అబార్షన్ కేసు ట్రాక్ చేయాలని అన్నారు. ఆడపిల్ల పుడుతుంది అనే కారణంతో జరిగే అబార్షన్ లను నిలువరించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షమ అధికారి వేణు గోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కిషోర బాలికలు చైతన్యవంతులు కావాలి

### - డాక్టర్ వెంకట రమణ

**సూర్య, హుజురాబాద్ రూరల్**



కిశోర బాలికలు సమాజంలో జరుగుతున్న పలు అంశాల పట్ల అవగాహన పెంచుకోవాలని, వారికి ఎదురవుతున్న సమస్యల పట్ల చైతన్యవంతులు కావాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. మంగళవారం హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో స్నేహిత - 2 కార్యక్రమం జరిగింది. ఈ సందర్భం గా ఆయన మాట్లాడు తూ విద్యార్థినిలపై కొంత మంది రకరకాలుగా ఇబ్బందులు పెడుతూ, వారిని పైకి ఎదగకుండా చేస్తుంటారని, అలాంటి సంఘటనలను అమ్మాయి లు ధైర్యంగా ఎదుర్కోవడానికి మానసికంగా సిద్ధంగా ఉండాలన్నారు. ఈవ్ టీజింగ్ లకు పాల్పడితే ధైర్యంగా పోలీసులకు తెలియజెప్పాలని అన్నారు. గుడ్ టచ్... బ్యాడ్ టచ్... గురించి తప్పనిసరిగా తెలిసి ఉండాలని అన్నారు. పాఠశాలలో ఫిర్యాదుల పెట్టే ఉంచుతున్నామని, దానిలో అమ్మాయిలకు కలిగే అసౌకర్యాలకు, ఇతర ఇబ్బందులను చీటీ రూపంలో రాసి వేయాలని అన్నారు. ఏ సమస్య అయినా పరిష్కరించడానికి షీ టీం గానీ, ఇతర కమిటి సభ్యులు గానీ సహాయం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి, చందు, చెల్పూర్ సర్పంచ్ వంతడుపుల కస్తూరి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసిదాస్, డాక్టర్ జరీనా, ఏఎస్ఐ కమల, ఏఈఓ నిఖిల్, కానిస్టేబుల్ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## కోనరావుపేట మార్కెట్ యార్డుకు నిధులు విడుదల

**సూర్య కోనరావుపేట**



GOVERNMENT OF TELANGANA
AGRICULTURE AND COOPERATION (MKT.II) DEPARTMENT

Memo.No.8137/Mkt.II/A1/2025-1, Dated:06.01.2026.

Sub: Agril. Mktg. Dept., - AMC, Konaraopet, HQ: Nizamabad, Rajanna Siricilla District - Issue of Administrative Sanction for an amount of Rs.51.55 Lakhs for new developmental works at Market Yard, Konaraopet HQ: Nizamabad, under AMC, Konaraopet -Accorded permission- Regarding.

Ref: From the Director of Agricultural Marketing, Hyderabad, Lr.No.AGM/STRY/S-II/213/2025, Dated: 25.11.2025.

<<< :: >>>

In the circumstances reported by the Director of Agricultural Marketing, Hyderabad in the reference cited and after careful examination of the matter, Government hereby accord permission to the Director of Agricultural Marketing, Hyderabad to issue Administrative Sanction for an estimated cost of Rs.51.55 Lakhs (Rupees Fifty One Lakhs and Fifty Five Thousand Only) for taking up the following new developmental works, at Market Yard, Konaraopet under AMC, Konaraopet, HQ: Nizamanad, Rajanna Siricilla District, under the Head of "New Works" and the expenditure will be met from the available funds at AMC, AMC, Konaraopet i.e. Rs.90.03 Lakhs as on 31.07.2025, for the Financial Year 2025-26.

| Sl. No | Name of the work | Estimated Cost (Rs./- in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of Open platform in M.Y. Nizamabad under AMC Konaraopet, HQ: Nizamabad | 20.00 |
| 2 | Construction of Balance Compound Wall and Arch with gate at M.Y. Nizamabad under AMC Konaraopet, HQ: Nizamabad | 22.00 |
| 3 | Providing Tower Lights to Mamidipally AMC Land under AMC, Konaraopet, HQ: Nizamabad | 1.25 |
| 4 | Providing Tower Lights to Nagaram AMC Land under AMC, Konaraopet, HQ: Nizamabad | 1.20 |
| 5 | Providing Tower Lights to Konaraopet AMC Land under AMC, Konaraopet, HQ: Nizamabad | 2.35 |
| 6 | Providing Tower Lights to Vattimalla AMC Land under AMC, Konaraopet, HQ: Nizamabad | 1.20 |
| 7 | Providing Tower Lights to Nizamabad Market Yard under AMC, Konaraopet, HQ: Nizamabad | 2.30 |
| 8 | Providing Tower Lights to Venkatraopet AMC Land under AMC, Konaraopet, HQ: Nizamabad | 1.25 |
| | Total:- | 51.55 |

2. The Director of Agricultural Marketing, Hyderabad shall take further necessary action in the matter, accordingly.

K.SURENDRA MOHAN,

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల మార్కెట్ యార్డు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య పంపిన ప్రతిపాదనలకు వెంటనే స్పందించిన ఆది శ్రీనివాస్ కృషితో, మార్కెట్ కమిటీ పరిధిలోని అభివృద్ధి పనులకు రూ.51 లక్షల 55 వేల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నిధులతో మార్కెట్ యార్డు పరిధిలో ప్రహరీ గోడ, ఆర్చి నిర్మాణం, అలాగే మండలంలోని పలు గ్రామాల్లో లైటింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు.ఏళ్ల తరబడి నిధుల కోసం ఎదురుచూసిన రైతులకు ఇది నిజమైన ఊరటగా మారింది.రైతు సమస్యలపై రాజీ లేని పోరాటమే ఆది శ్రీనివాస్ రాజకీయ గుర్తింపు అని రైతులు వ్యాఖ్యానిస్తున్నారు.

## విద్యార్థులకు సైకిల్ పంపిణీ

**సూర్య కోనరావుపేట**



కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని, కోనరావుపేట మండలంలోని నిమ్మపల్లి, మర్రిమడ్ల గ్రామాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్కార్ బాలాజీ ఆధ్వర్యంలో మోదీ కానుక'గా సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దూర ప్రాంతాల నుంచి పాఠశాలకు వచ్చే విద్యార్థుల కష్టాలను తగ్గించడమే ఈ సైకిల్ పంపిణీ లక్ష్యమన్నారు. సైకిల్ విద్యార్థులకు ప్రయాణ సౌకర్యమే కాకుండా, సమయాన్ని ఆదా చేసి చదువులో మరింత ముందుకు సాగే శక్తినిస్తుందని తెలిపారు.పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడమే సంజయ్ విద్యార్థులు ఇచ్చే నిజమైన జన్మదిన కానుక అని పేర్కొంటూ, ఉన్నత లక్ష్యలతో క్రమశిక్షణగా ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నిమ్మపల్లి, మర్రిమడ్ల సర్పంచులు స్వప్న,కోల స్వాతి శ్రీనివాస్ గౌడ్,ఉపసర్పంచ్ మానుక సత్యం, జడ్పీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ మురళినాయక్,నాయకులు రామచంద్రం, సురేష్ గౌడ్,మహిపాల్ రెడ్డి,జవ్వాజి తిరుపతి గౌడ్,వేల్పుల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## గంభీర్ పూర్ లో పశు వైద్య శిబిరం

**సూర్య - కథలాపూర్**

మండల కేంద్రంలోని గంబీర్ పూర్ గ్రామంలో మంగళవారం పశువులలో గర్భకోశ వ్యాధుల నిర్ధారణ కేంద్రంను సర్పంచ్ మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబారీ పేట పశు వైద్య అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పశు వైద్య శిబిరంలో 45 పశువులకు చికిత్స చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారులు డాక్టర్ లు నరేష్, అక్తర్, సూపర్ వైజర్ నర్సయ్య, గోపాల మిత్ర చెన్నవేని దశరథం ,కిసాన్, దేవయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగేలా చూడాలి

### - మాత శిశు సంరక్షణ ప్రత్యేక అధికారి జైపాల్ రెడ్డి

**సారంగాపూర్**



ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగేలా చూడాలని మాత శిశు సంరక్షణ ప్రత్యేక అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి అన్నారు.మంగళ వారం ఆశ డే లో బాగంగా సారంగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులను తొందరగా గుర్తించి వారికి సలహాలు సూచనలు చేయాలని ఆశ వర్కర్స్ కి సూచించారు.రక్త పరీక్షలు,పరీక్షలు నిర్వహించే విధంగా చొరవ తీసుకోవాలని అన్నారు. మందులు,వ్యాధి నిరోధక టీకా లు అందు బాటులో ఉండేలా చూసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాధ రెడ్డి, అధికారులు కుద్దుస్,నర్సింగ్ అధికారి దామోదర్,సిబ్బంది పాల్గొన్నారు.

## మేడారం జాతరకు సిరిసిల్ల నుండి బస్సులు

**సూర్య సిరిసిల్ల టౌన్**




తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేడారం జాతర 2026 జాతరను విజయవంతంగా నిర్వహించుటకుగాను సిరిసిల్ల ఆర్టీసీ డిపోలో రీజినల్ మేనేజర్ బి.రాజు,డిప్యూటీ రీజినల్ మేనేజర్ భూపతి రెడ్డి,సిరిసిల్ల డిపో మేనేజర్ ఎ.ప్రకాశ రావుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ సిరిసిల్ల డిపో నుండి మేడారం జాతరకు బస్సులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తులు ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా ఆర్టీసీ సిబ్బందికి జాతర నిర్వహణలో పాటించవలసిన సూచనలు,భద్రతా నియమాలు, ప్రయాణికులకు కల్పించవలసిన సౌకర్యాలు, ఉద్యోగులకు కల్పించవలసిన సదుపాయాలపై విస్తృతంగా వివరించారు.ఈ సమావేశంలో అన్ని కేటగిరీలకు చెందిన అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ సర్పంచుల ఫోరం అధ్యక్షురాలిగా పత్తి అనిత

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలిగా వెంకట్రావుపల్లి గ్రామ సర్పంచ్ పత్తి అనిత ఎన్నికయ్యారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలో ఇటీవల గ్రామ పంచాయతీ సర్పంచులుగా ఎన్నికైన పలువురు సర్పంచులు సమావేశమై ఆమెను సర్పంచుల ఫోరం అధ్యక్షురాలుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వంతడుపుల కస్తూరి, కొడిగూటి ప్రవీణ్, ఇమ్మడి దయాకర్, కుంట అరుణ, కలువల సంపత్, వి. విజయ మాధవి, సుమలత, పెరుమాళ్ళ హైమ తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ సమస్యను లేవనెత్తడం పట్ల హర్షం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ ప్రాంతంలో ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలని కోరుతూ శాసన మండలిలో ఎమ్మెల్సీ, డాక్టర్ బల్మూరి వెంకట్ ప్రస్తావించడం పట్ల బిసి ప్రజాస్వామిక ఉద్యమ వేదిక నాయకుడు భీమోజు సదానందం హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ప్రజలు అఖిలపక్ష రూపంలో వివిధ రూపాల్లో నిరసన తెలుపుతున్నారని, దానిని శాసనమండలిలో ప్రస్తావించడం ద్వారా ప్రభుత్వ దృష్టికి తేవడం ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయంలో సంకష్ట చతుర్థి పురస్కరించుకొని హెూమము, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని బి వై నగర్ శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయంలో సంకష్ట చతుర్థి సందర్భంగా హెూమము ఘనంగా నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరై ఇట్టి హెూమంలో పాల్గొన్నారు.హాజరైన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.వినాయకుని గరకపోసలతో అందంగా అలంకరించారు.భక్తులు తరలివచ్చి ఆ వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అవకాశవాదులు...ఆశపడుతున్నారు అడ్డుకుంటాం

## - మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగర వేయాలి
## - మాజీమంత్రి జీవన్ రెడ్డి

**సూర్య,రాయికల్**

కష్టకాలంలో 10 సంవత్సరాలు కాంగ్రెస్ జెండా మోసిన వారికే పార్టీ టిక్కెట్టు దక్కుతుందని అవకాశవాదులు ఆశపడుతున్నారని అడ్డుకుంటామని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలో అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లను మాజీ మంత్రి పరిశీలించి అనంతరం పట్టణంలోని విఎస్ గార్డెన్ లో మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బిఆర్ ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్న రాయికల్ పట్టణంలో శంకుస్థాపన చేసిన 60 డబుల్ బెడ్ల నిర్మాణం పూర్తి చేయలేకపోయారని అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి విడతలవారీగా బిల్లులు మంజూరు



చేసిందన్నారు.త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నిరుపయోగంగా ఉన్న ఫిల్టర్ బెడ్ మరమ్మత్తులకు 5కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.గత ప్రభుత్వంలో వెయ్యి రూపాయలు ఉన్న పెన్షన్లు రెండు వేలకు పెంచాలని సూచించడంతో 2000 పెంచినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డు లేక తొమ్మిదేళ్లు ప్రజలు ఇబ్బందులు పడ్డారని అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందించి అందరికీ సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగర వేసేందుకు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.మాదిగ కుంటను మురికి కుంటగా మార్చారని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తే మాదికుంటను శుద్ధి చేసి హుస్సేన్ సాగర్ తరహా జల దృశ్యంగా మారుస్తామన్నారు.బోర్నపల్లి బ్రిడ్జితో రాయికల్ పట్టణం వ్యాపారంలో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షలు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,రాయికల్ పట్టణ మహిళా అధ్యక్షరాలు మమత,మాజీ కౌన్సిలర్ మ్యాకల అనురాధ, నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నరసయ్య,కడకుంట్ల నరేష్,రాకేష్,షాకీర్, మున్ను, మొబిన్, శ్రీకాంత్, రాజారెడ్డి,నాగరాజు,అశోక్, భూమయ్య, రాజేష్,శివ, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని నాగరాజ్ పాల్గొన్నారు.

# ఖో-ఖో పోటీలకు ఎంపికైన గ్రీష్మంత్‌ను అభినందించిన నోడల్ ఆఫీసర్ - బన్నా

**సూర్య కొడిమ్యాల**

లికొడిమ్యాల మండలం నాచుపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన ప్రత్యేక తనిఖీ బృందంలి కొడిమ్యాల మండల పరిధిలోని నాచుపల్లి గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సామర్థ్యాలను ప్రత్యేక తనిఖీ బృందం మంగళవారం సందర్శించిన తనిఖీ బృందం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను సబ్జెక్టుల వారీగా వారి సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధన తీరు, రికార్డుల నిర్వహణ,సైన్స్ ల్యాబ్ నిర్వహణ, మధ్యాహ్న భోజన సిబ్బంది పనితీరును నోడల్ ఆఫీసర్ బన్నా బృందం పరిశీలించింది. పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల కొరకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల నిర్వాహణ తీరును పరిశీలించారు. విద్యార్థుల మార్కుల మూల్యాంకనం రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ బన్నా మాట్లాడుతూ తెలం



గాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల మెరుగైన పనితీరుకై తద్వారా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు గాను జిల్లా విద్యాధికారులకు తనిఖీ బృందాలు ఏర్పాటు చేయాలని సూచించగా ఆమెరకు జగిత్యాల జిల్లాలోని సుమారు 55 ప్రభుత్వ పాఠశాలలను (జడ్పి,టిజిఎంఎస్, కేజీబీవీ పాఠశాలలు) ఈ బృందం తనిఖీ చేస్తుందని బన్నా పేర్కొన్నారు. పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి గ్రీష్మంత్ ఇటీవల సబ్ జూనియర్ ఖో-ఖో పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైనందుకు విద్యార్థిని అభినందించారు. జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా మంచి శిక్షణను ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ బీరయ్యను అభినందించారు. పాఠశాల తనిఖీ అనంతరం హెచ్ఎం ఉపాధ్యాయ బృందంతో బన్నా సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు చేశారు. తనిఖీ బృందంలో నోడల్ అధికారి మానుపాటి బన్నా, రాజశేఖర్ (ఆంగ్ల ఉపాధ్యాయుడు), శ్రీధర్ (భౌతికశాస్త్రం), వంగపల్లి సంపత్ కుమార్ (హిందీ), నర్సయ్య (జీవశాస్త్రం), నారి (గణితం) బూట్ల రాజమల్లయ్య( ఆరోగ్య, వ్యాయామ విద్య) వీరితో పాటుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబురావు, ఏ. రాజగంగయ్య (గణితం) వి. శ్యామల (ఫిజికల్ సైన్స్), జి. ఉమారాణి ( జీవశాస్త్రం ),ఏ. కవిత (ఆంగ్లం), స్వాతి (సోషల్ స్టడీస్), బి.జ్యోతి (హిందీ) ఈ. బీరయ్య (వ్యాయామ విద్య) వెంకటరమణ (తెలుగు) తదితరులు పాల్గొన్నారు.

# ఓసి జేఏసీ జగిత్యాల జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్‌గా మహంకాళి రాజన్న

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా ఓసి జేఏసీ కో ఆర్డినేషన్ కమిటీని ఓసి జేఏసీ సామాజిక సమాఖ్య సంఘాల జాతీయ అధ్యక్షులు పోలాడి రామారావు ఆదేశాల మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి నియామకం చేశారు.కో ఆర్డినేషన్ కమిటీ జగిత్యాల జిల్లా కన్వీనర్‌గా మహంకాళి రాజన్న, జిల్లా కో కన్వీనర్లుగా వెలమ, రెడ్డి, బ్రాహ్మణ, వైశ్య సంఘాల జిల్లా అధ్యక్షులైన అయిల్నేని సాగర్ రావు, కోప్పెర వెంకట్ రెడ్డి, మోతే ఉమాపతి శర్మ, మైలారపు లింబాద్రిలను నియమించినట్లు కిషన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే జిల్లా కో కన్వీనర్లుగా సిరిసిల్ల శ్రీనివాస్,గడ్డం భాస్కర్ రెడ్డి, చీటి శిరీషా రావు,సిరిసిల్ల రాజేందర్ శర్మ, పుల్లూరి సత్యనారాయణ, దన్నపనేని వేణుగోపాల్ రావు, దేవరశెట్టి జనార్దన్, మందల గోపాల్ రెడ్డి,ఊటూరి నవీన్, బోయినిపెల్లి శ్రీధర్ రావు,బండారి చంద్రశేఖర్, ఇమ్మనేని ప్రశాంత్



రావు,అయిల్నేని వెంకటేశ్వర్ రావు, నమిలకొండ సాకేత, అయిల్నేని స్వప్న, నాగిశెట్టి అపర్ణ, ఊటూరి హరిత,నాగిరెడ్డి రజిత తదితరులను నియమించినట్లు ఆయన తెలిపారు.ఓసిల సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేయడానికి ఈ కమిటీ ఓసి బంధువులందరిని సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని కిషన్ రెడ్డి సూచించారు.ఈనెల 11 వరంగల్ లో ఓసిల సింహ గర్జన పేరిట నిర్వహించనున్న బహిరంగ సభకు జగిత్యాల జిల్లానుండి పెద్ద సంఖ్యలో ఓసిలు హాజరు కావాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# పిఎస్ఎచ్‌యం అసోసియేషన్ క్యాలండర్ ఆవిష్కరణ

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలో పిఎస్ఎచ్‌యం అసోసియేషన్ క్యాలెండర్‌ను మండల విద్యాధికారి వి.వినయ కూమార్ ఆవిష్కతించారు ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల బలోపేతం చేయడానికి ఉపాధ్యాయులు ముందుండాలని ఎఫ్ ఎల్ ఎస్, ఎఫ్ ఎన్ ఎల్ పై పూర్తి శ్రద్ద వహించి పిల్లల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని విద్యా నైపుణ్యాలు మెరుగుపరచడానికి ప్రత్యేక శ్రద్ద వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి జలందర్ రెడ్డి, గడప రఘుపతిరావు, జువ్వాడి అనిల్ రావు, కటుకూరి ముఖేష్, ఎలిగేటి శ్రీలత, అన్నాడి రజిత, ధర్మపురి శ్రీనివాస్ శంకరయ్య పాల్గొన్నారు.



# కొత్త మోటారు ఏర్పాటు చేసిన మూడో వార్డ్ మెంబర్ సుకన్య మధుసూదన్ రెడ్డి

**సూర్య తంగళ్లపల్లి**

అంకుసాపూర్ గ్రామం మూడో వార్డ్ ఇంద్రనగర్‌లో మూడో వార్డ్ మెంబర్ రోండ్ల సుకన్య మధుసూదన్ రెడ్డి దంపతులు తమ సొంత



ఖర్చుతో కొత్త మోటారును ఏర్పాటు చేశారు.స్వర్గీయ రోండ్ల బాల్ రెడ్డి జ్ఞాపకార్థంగా మోటర్ ను అందజేశారు.ఈ సందర్భంగా వార్డ్ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ అంచ శ్రీనివాస్ రెడ్డి,ఉపసర్పంచ్ జగ్గని రాజేశం,సవనపల్లి బాలయ్య,క్యారం పరుశురాముడు,ముత్తయ్య, రేగుల శ్రీనివాస్, తుమ్మల కనకయ్య,బొనుగని జమున హాజరై శాలువాతో సత్కరించారు.గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మొగిలిపేట్ పుష్కర ఘాట్ పరిశీలన

**సూర్య మల్లాపూర్**



వచ్చే యేడాది 2027లో రానున్న పుష్కరాలకు సకల వసతులు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. మండలంలోని మొగిలిపేట్ గోదావరి నది పుష్కరాల ఏర్పాటులో భాగంగా మరమ్మత్తులు, అదనపు పుష్కర ఘాట్ నిర్మాణాలకు ప్రణాళిక వేసేందుకు ఇరిగేషన్ డిఈ దేవానంద్, ఎండోమెంట్ జూనియర్ అసిస్టెంట్ గంగాధర్, సర్పంచ్ గోల్కొండ కళ రమేష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం చేకూర్చాల్సిన వసతులను, నిర్మాణాల అంచన తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతి కార్యదర్శి సౌజన్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల ప్రజా బాట

**సూర్య మేడిపల్లి / భీమారం**

మంత్రి బట్టి విక్రమార్క ఆదేశాల ప్రకారం భీమారం మండలం మన్నెగూడెం




గ్రామం విద్యుత్ శాఖ ఏఈ బి అశోక్ భీమారం మండల కేంద్రంలో విద్యుత్ శాఖ సిబ్బందితో గ్రామ రైతులు, విద్యుత్ వినియోగదారులతో విద్యుత్ ప్రజా బాట కార్యక్రమాన్ని మంగళవారం రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ అశోక్ విద్యుత్ వినియోగదారులతో మాట్లాడుతూ విద్యుత్ భద్రతల గురించి, ప్రభుత్వం అందిస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ గృహజ్యోతి పథకం, సోలార్ రూఫ్ టాప్ పథకాల గురించి వినియోగదారులకు వివరించారు. ఏ విధమైన విద్యుత్ సమస్యలున్న వెంటనే పరిష్కరించడానికి 1012 టోల్ ఫ్రీ నెంబర్‌ను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సబ్ ఇంజనీర్ ఏ హరి ప్రసాద్, అసిస్టెంట్ లైన్మెన్ సురేష్, భీమారం గ్రామ సర్పంచ్ చెక్కపల్లి స్వాతి సంజీవ్, ఉప సర్పంచ్ పరమేశ్వర్, ప్రజా ప్రతినిధులు చెక్కపల్లి రఘు, పల్లి అర్జున్, రైతులు సురేష్, విశ్వంభర్, రంజిత్ రెడ్డి, శేఖర్ రెడ్డి, రాజేష్, వినోద్, గంగారాం, రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

# జగిత్యాలలో లోక కళ్యాణార్థం సవాహ్నిక హెూమాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంగా శ్రీ రుక్మిణీ సమేత మదన వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ వేణుగోపాల స్వామి భక్త బృందం ఆధ్వర్యంన శ్రీమాన్



నంబి నరసింహా (చిన్న) కౌశిక స్వామి, శ్రీమాన్ నంబి రాం గోపాల్ చార్య కౌశిక్ పర్యవేక్షణలో లోక కళ్యాణార్థం హెూమ యజ్ఞయాగాదులు కొనసాగుతాయని నరసింహా చిన్న స్వామి తెలిపారు. మంగళవారం సుందరకాండ హావనం, బుధవారం లక్ష్మి నారాయణ ఇష్టి, గురువారం విశ్వక్షన ఇష్టి మూల మంత్ర హావనం, శుక్రవారం శ్రీ యాగం, మహా పూర్ణాహుతి కలదని తెలిపారు. ఇట్టి మహత్తర కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని నిర్వాహకులు కోరారు. ఈరోజు కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, శ్రీమాన్ నంబి సత్యనారాయణ కౌశిక, నవీన్ శర్మ, అజ్జు, రాధా కృష్ణ, అజయ్, భార్గవ్, శ్రీరంగ వైభవ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**సూర్య కొడిమ్యాల**

మండల కేంద్రంలోని అంగడి బజార్లో తెలంగాణ సాంస్కృతిక సారథి వారి



ఆధ్వర్యంలో పరిశుభ్రత,గంజాయి,ప్లాస్టిక్ వాడకం నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు.పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని,గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందని వివరించారు.అలాగే ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టాన్ని తెలియజేస్తూ ప్రత్యామ్నాయాల వినియోగంపై సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కొడిమ్యాల సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి,స్థానికులు,యువకులు పాల్గొన్నారు.

# సకాలంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లాలో విద్యాశాఖలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. విద్యాశాఖలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి పై మంగళవారం సంబంధిత అధికారులతో కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా జిల్లాలో మంజూరైన అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీ లలో మంజూరు చేసిన వివిధ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలని అన్నారు.జిల్లాలో చేపట్టిన పీఎం శ్రీ పాఠశాల అభివృద్ధి పనులు, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, 10 కోట్ల రూపాయలతో గోదావరిఖని లోని శాతవాహన యూనివర్సిటీ అడ్మిన్ బ్లాక్ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. శాతవాహన యూనివర్సిటీ అడ్మిన్ బ్లాక్ రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు.అభివృద్ధి పనులకు క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, నిర్మాణ పురోగతి వివరాలను నిరంతరం మానిటరింగ్ చేయాలని అన్నారు. అభివృద్ధి పనులకు అవసరమైన భూముల బదలాయింపు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి.ఎం. షేక్, టీ.జి.ఈ. డబ్ల్యు.ఐ.డి.సి. ఈ.ఈ.అశోక్ కుమార్,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన తదితరులు పాల్గొన్నారు.

# సౌదీ నుంచి స్వదేశానికి పెరాలసిస్ పేషెంట్

## - నిమ్స్‌లో అడ్మిషన్‌కు ఏర్పాట్లు పూర్తి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన బైన్ శ్రీనివాస్ సంవత్సరం క్రితం ట్రక్ డ్రైవర్ వీసాపై సౌదీ అరేబియాలోని రియాద్ సమీప మజ్మా ప్రాంతానికి వెళ్లాడు. గత డిసెంబర్ 15న అక్కడ ఆయనకు పక్షవాతం రావడంతో మజ్మాలోని కింగ్ ఫాహద్ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. పక్షవాతానికి గురైన బైన్ శ్రీనివాస్‌ను సౌదీ అరేబియా నుంచి స్వదేశానికి తీసుకువచ్చి, హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలని కోరుతూ ఆయన కుటుంబ సభ్యులు గత డిసెంబర్ 30న హైదరాబాద్‌లోని సీఎం ప్రవాసీ ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బాధితుని తల్లి మల్లు, భార్యలు హారిక, రాధ, ముగ్గురు పిల్లలు, బంధువు రాకేష్‌లు తమ సమస్యను ఎన్నారై అడ్వయిజరీ కమిటీ చైర్మన్, అంబాసిడర్ డా. బి.ఎం. వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీం రెడ్డి, వలంటీర్ మహ్మద్ బషీర్ అహ్మద్‌లకు వివరించారు. వినతిపై స్పందించిన తెలంగాణ ప్రభుత్వ జీఏడీ ఎన్నారై విభాగం అధికారులు సమస్యను 'మదద్'లో నమోదు చేసి, రియాద్‌లోని ఇండియన్ ఎంబసీకి, న్యూఢిల్లీలోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు వైర్ మెసేజ్ పంపించారు.రియాద్‌లో నివసిస్తున్న కోరుట్లకు చెందిన సామాజిక సేవకుడు ఖాజా ముజమిలుద్దీన్, ఇండియన్ ఎంబసీ రియాద్‌తో సమన్వయం చేసి అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఆయన సహకారంతో పెరాలసిస్ బాధితుడు బైన్ శ్రీనివాస్ బుధవారం ఫ్లయినాస్ విమానంలో రియాద్ నుంచి హైదరాబాద్‌కు ఉదయం 8 గంటలకు చేరుకోనున్నారు. హైదరాబాద్ విమానాశ్రయం నుంచి 108 అంబులెన్స్ సేవల ద్వారా నిమ్స్ ఆస్పత్రికి తరలించనున్నారు. తెలంగాణ ప్రభుత్వ జీఏడీ ఎన్నారై విభాగం విజ్ఞప్తి మేరకు బైన్ శ్రీనివాస్ ను హైదరాబాద్‌లోని నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నిమ్స్ లో అడ్మిషన్ కల్పించి వైద్యం అందించేందుకు నిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ అధికారికంగా అంగీకార పత్రం జారీ చేసినట్లు ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి తెలిపారు.

# 10న తుది ఓటరు జాబితా విడుదల

## - అదనపు కలెక్టర్ బి. వేణు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలోని మూడు మున్సిపాలిటీలు,ఒక మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఓటరు తుది జాబితా జనవరి 10న విడుదల చేయనున్నట్లు పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు తెలిపారు. మంగళవారం ఓటరు జాబితా తయారీపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వారిగా పట్టణాలలో డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను జనవరి 1న విడుదల చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 వార్డులు, పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలో 36 వార్డులు, సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 15 వార్డులు, మంతెని మున్సిపాలిటీ పరిధిలో 13 వార్డుల పరిధిలో మొత్తం 2 లక్షల 58 వేల 59 మంది ఓటర్ల తో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేసామని అన్నారు.డ్రాఫ్ట్ ఓటర్ జాబితా పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని వాటిని పరిష్కరించి జనవరి 10 నాటికి తుది ఓటర్ జాబితా విడుదల చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్‌లు వెంకటేష్, మనోహర్, రాజకీయ పార్టీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు ప్రింటర్ అందజేసిన పూర్వ విద్యార్థి

## - అవినాష్ గౌడ్ ను అభినందించిన గ్రామస్తులు

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం సుందరగిరి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ప్రింటర్ అవసరాన్ని గుర్తించి క్యర్ల అవినాష్ గౌడ్ అనే పూర్వ విద్యార్థి వెంటనే స్పందించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివరాంకు తను చదువుకున్న ప్రభుత్వ పాఠశాలలో మరవకుండా 15 వేల రూపాయల విలువ చేసే ప్రింటర్ను దగ్గర ఐనాక్స్ గౌడ్ అందజేయడం అభినందనీయమని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ కుందరగిరి గ్రామ సర్పంచ్ జంగల్ శిరీష వెంకట రమణారెడ్డి సమక్షంలో అందజేశారు.విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే లక్ష్యంతో,పాఠశాల అవసరాలను గుర్తించి,సహాయాన్ని అందించిన అవినాష్ గౌడ్ కుటుంబ సభ్యులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పిల్లలు శ్రద్ధగా చదువుకొని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అవినాష్ గౌడ్ ఆకాంక్షంచారు.ప్రింటర్ ను అందజేసిన అవినాష్ గౌడ్ తల్లిదండ్రులైన క్యర్ల సమ్మయ్య శోభను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.అవినాష్ గౌడ్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అతిథులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెడబోయిన రాజు,వార్డు సభ్యుడు పెసరి రాధాకృష్ణ,ఉపాధ్యాయులు ఉన్నారు.

# టిఆర్పి పార్టీ యూత్ అధ్యక్షుడిని సన్మానించిన పూసల సంఘం

**సూర్య సారంగాపూర్**

టీఆర్పీ జగిత్యాల జిల్లా యూత్ అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన గుడ్ల తిరుపతి ని జగిత్యాల జిల్లా పూసల సంఘం సభ్యులు జగిత్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర పూసల సంఘం ఉపాధ్యక్షుడు పన్నీరు సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పన్నీర్ వేణు, మధ్యవెని మురళి, శేని కిషన్, గుడ్ల నడిపి వెంకటి, గుడ్ల చిన్న వెంకటి ,గుడ్ల ప్రకాష్, పూసల సంఘం సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సాయిని పాపన్న ,ప్రధాన కార్యదర్శి రజిత ,జగిత్యాల జిల్లా పట్టణ అధ్యక్షుడు కొలగని శ్రీనివాస్, న్యూస్ రిపోర్టర్ రమేష్, ప్రధాన కార్యదర్శి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచి సన్మానించిన చిన్ననాటి స్నేహితుడుకి సన్మానం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గ్రామం బంజేరు సర్పంచిగా ఎన్నికైన కొలపక అనిల్ తన చిన్ననాటి స్నేహితులు మంగళవారం ఆయనని ఘనంగా శాలవాటు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ మిత్రుడైన కొలపక అనిల్ బంజేరు గ్రామం ఉపసర్పంచిగా ఎన్నికైనందుకు మాకు గర్వంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు పాల్గొన్నారు.

# సర్పంచులతో మొట్టమొదటి అధికారుల సమావేశం

**సూర్య రామడుగు**



రామడుగు మండలంలో 23 గ్రామాలలో నూతనంగా ఇటీవలఎన్నికైన గ్రామ సర్పంచులు మంగళవారం రామడుగు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి పరిచయ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్ కిరణ్ ఎంపీడీవో రాజేశ్వరి తాసిల్దార్ రాజేశ్వరివివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై అవగాహన

**సూర్య - కథలాపూర్**



మండలంలోని పోతారం గ్రామ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం సర్పంచ్ ధర్మపురి స్వప్న - జలంధర్ ఆద్వర్యంలో వ్యక్తిత్వ వికాసంపై ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు ఎర్ర గంగరాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు తగు సూచనలు ఇస్తూ విద్యార్థులు పరీక్షలకు మానసికంగా సిద్ధం కావాలని, ఓటమి నీ జయించాడానికి శ్రద్ధతో చదివితే విజయం తప్పక వరిస్తుందని మానసిక వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఉపాద్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా బోలగం ఫనికిషోర్

**సూర్య సిరిసిల్ల టౌన్**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ తెలంగాణలో జరిగిన 44వ రాష్ట్ర మహాసభలో ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా బోలగం ఫనికిషోర్‌ను రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రావుల కృష్ణ నియమించారు.బోలగం ఫనికిషోర్ గతంలో ముస్తాబాద్ నగర కార్యదర్శి,సిరిసిల్ల జిల్లా ఎస్ ఎఫ్‌డి కన్వీనర్ గాను విద్యారంగా సమస్యలపై ఉద్యమలు చేశాడు.ఈ సందర్భంగా ఫనికిషోర్ కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఫనికిషోర్ మాట్లాడుతూ తనపైన నమ్మకంతో తనని నియమించిన పెద్దలకు ధన్యవాదములు తెలుపుతూ విద్యార్థులందరిని జాతీయ భావం వైపు నడిపిస్తానని విద్యారంగా సమస్యలతో పాటుగా స్థానిక సమస్యలపైన పోరాటం చేస్తానని తెలిపారు.

# డంపింగ్ యార్డు తరలించాలని వినతిపత్రం

**సూర్య కొడిమ్యాల**



మండల కేంద్రంలోని రాజీవ్ నగర్‌లో ఉన్న డంపింగ్ యార్డును జనవాసాలకు దూరంగా తరలించాలని కోరుతూ కాలనీ వాసులు సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి,ఈఓ వంశీ కి వినతిపత్రం అందజేశారు.డంపింగ్ యార్డ్ జనవాసాల మధ్య ఉండడం వల్ల తీవ్ర దుర్వాసన,ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.డంపింగ్ యార్డు కారణంగా దోమలు, ఈగలు పెరిగి జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు.అలాగే కుక్కలు,పందుల సంచారం పెరిగి భయాందోళనకు ఎదుర్కొంటున్నామని,పాఠశాల పిల్లలు,వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రజారోగ్యం దృష్ట్యా వెంటనే స్పందించి డంపింగ్ యార్డును తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# నాల్స్ తెగిపోయిన మరమ్మత్తులు చేయటంలో విఫలమైన ప్రభుత్వం

**- రైతుల కష్టాలు పట్టించుకోని మంత్రి తీరుపై సిపిఐ నాయకుల ధ్వజం**

**- తెగిపోయిన కాలువలకు మరమ్మతులు చేసి నీటిని విడుదల చేయాలన్న సిపిఐ నాయకులు**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు చిగురుమామిడి మండలంలోని పీచుపల్లి, రేకొండ, బొమ్మనపల్లి, తదితర గ్రామాల్లో చాలాచోట్ల నాల్స్ తెగిపోయి రైతులకు భారీ నష్టం జరిగిన ఇప్పటివరకు పట్టించుకునే నాధుడే లేడని భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మరెడ్డి,రాష్ట్ర నాయకులు, మాజీ జెడ్పిటిసి అందే స్వామిలు ధ్వజమెత్తారు. మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల్లో సిపిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వర్షాలతో తెగిపోయిన నాల్స్ ను అక్కడి రైతులతో కలిసి సందర్శించారు. రైతులు నార్లు పోసుకొని ముదిరిపోతున్నప్పటికీ ఇప్పట వరకు సాగునీరు విడుదల చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే తెగిపోయిన కాలువలకు మరమ్మతులు చేపట్టి సాగునీరు విడుదల చేయాలని సిపిఐ



నాయకులు డిమాండ్ చేశారు. సాగునీటితో కళకళలాడాల్సిన కాలువలు,నీరు లేక ఎడారిలా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర రవాణా, బీసీ సంక్షమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత నియోజకవర్గంలో కాలువల పరిస్థితి ఇలా ఉంటే రైతులు పంటలు ఎలా పండించాలో చెప్పాలని ప్రశ్నించారు.భారీ వర్షాలు కురిసి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లి మూడు నెలలు కావస్తున్న ఇప్పటివరకు రైతుల సమస్యలను పట్టించుకోకపోవడం వెనుక ఆంత ర్యం ఏమిటని వారు ప్రశ్నించారు.రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ఇప్పటివరకు నాల్ నిర్మాణం కోసం తట్టెడు మట్టి తీయలేదని మండిపడ్డారు. హైదరాబాద్‌కు మంత్రి పొన్నం ఇన్చార్జి గా ఉండడంతో ఇక్కడ అధికారులు రైతుల సమస్యలను పట్టించుకోవడంలేదని ఆరో పించారు.బావుల్లో ఉన్న నీటితో ప్రస్తుతం రైతులు పొలాలు దున్ని నాట్లు వేస్తున్నారని, మరో రెండు నెలల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయి పొలా లు ఎండిపోయే పరిస్థితి ఉందని, దీంతో రైతులు పెద్ద ఎత్తున మరోసారి నష్టపోయే అవకాశం ఉందని, మంత్రిగారు గుర్తించి వెంటనే కాలు వలకు మరమ్మతులు చేసి సాగునీరు అందించాలని వారు మంత్రిని కోరారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని సిపిఐ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి పైడిపల్లి వెంకటేష్ గౌడ్,సీతారాంపూర్ మాజీ సర్పంచ్ గోలి బాపురెడ్డి,మాజీసింగిల్ విండో డైరెక్టర్ ముద్రకోల రాజయ్య,,సిపిఐ మండల నాయకులు మావురపు రాజు,గందె కొమురయ్య, మహంకాళి రాములు, రైతులు పీచు అమరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## చైనా మంజకు "నో" చెప్పండి

**- పండుగల ఆనందం కోసం పక్షులు, మనుషుల ప్రాణాలను పణంగా పెట్టొద్దు**
**- సురక్షతంగా పతంగులు ఎగురవేసి పండుగను ఆస్వాదించండి**
**- చైనా మంజాను వినియోగిస్తే కఠిన చర్యలు**
**- ముస్తాబాద్ మండల ఎస్ ఐ చిందం గణేష్**

**సూర్య, ముస్తాబాద్**



ఎగిరే పక్షలకు,మనుషులకు ప్రాణాంతకంగా మారిన చైనా మాంజాకు "నో" చెప్పి దానికి బదులు పర్యావరణ అనుకూలమైన పత్తి దారాలను వాడలని,ఎందుకంటే గాజు పూత పూసిన నైలాన్ దారం పక్షల రెక్కలను తెగిపోయేలా చేసి, పక్షలని చంపుతుందని,మనుషులకు కూడా గాయాలు చేస్తు,పర్యావరణాన్ని కలుషితం చేస్తుంది. ప్రభుత్వం మాంజా వాడకాన్ని నిషేధించినప్పటికీ,పక్షల ప్రాణాలను కాపాడటానికి,సురక్షతమైన పండుగను జరుపుకోవడానికి అందరూ బాధ్యతగా వ్యవహరించాలని ముస్తాబాద్ మండల ఎస్ ఐ చిందం గణేష్ అన్నారు.పతంగి ఎగురవేయడం మన సంప్రదాయం,కానీ మన ఆనందం కోసం పక్షల ప్రాణాలను తీయడం సరికాదు.పక్షల పాలిట శాపంగా మార్చకుండా,సురక్షతమైన దారంతో,పర్యావరణ అనుకూలమైన పద్ధతిలో సంక్రాంతి వేడుకను జరుపుకోవాలని అన్నారు.

## డిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య, ఇల్లంతకుంట**



మండలం లోని దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాణి చేతుల మీదుగా డిటిఎఫ్ క్యాలెండర్ ను మండల అధ్యక్షులు తూముకుంట నరేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రమేష్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డిటిఎఫ్ మండల అధ్యక్షులు తూముకుంట నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పి ఆర్ సి వెంటనే అమలు చేయాలని, పెండింగ్ డిఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీను,ఆనంద్ శ్రీనివాస్, సురేష్,సంజీవ్ శ్రవణ్ పాల్గొన్నారు.

## జాగృతి మిత్ర బృందం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట జాగృతి మిత్ర బృందం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వంగ రాంచంద్రం,గౌరవ అధ్యక్షులుగా శనిగరం పురుషోత్తం,ప్రధాన కార్యదర్శిగా దేవసాని కృష్ణ కోశాధికారిగా శనిగరం బాలరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సమావేశంలో సభ్యులు ఎర్ర శ్రీనివాస్, బాల కిషన్, వెన్న నవీన్, రాములు, రాజిరెడ్డి, శ్యామ్, రాంచంద్రం, నాగరాజు, భాస్కర్, దుర్గాజీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన నియామకం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం రామారావు పల్లి గ్రామంలో అరే క్షత్రియ కుల సంఘస్తులు నూతన కార్యవర్గాన్ని మంగళవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా గుండెకర్ల నాగేశం, ఉపాధ్యక్షులుగా మ్యొడి మల్లేశం, కార్యదర్శిగా శివుని నాగరాజు, కోశాధికారిగా భూతల తిరుపతి, క్యాషియర్ ఎంద్రాల శ్రీనివాస్‌లు ఎన్నికైనారు.ఈ సందర్భంగా అధ్యక్షులు గుండెకార్ల నాగేశం మాట్లాడుతూ గ్రామ అరే క్షత్రియ సంఘాన్ని మరియు సంఘ సభ్యులను ప్రతి కార్యక్రమంలో అందరిని కలుపుకొని పోతనని, సంఘంలో వున్న సమస్యలను సానుకూలంగా పరిష్కరానికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో వడిజె దశరథం, వడిజె జలందర్, వడిజె తిరుపతి, వడిజె విద్యాసాగర్, భూతల తిరుపతి, భూతల శ్రీనివాస్, శివుని కుమార్, శివుని నాగరాజు, శివుని శేఖర్, మొకేడి బాపు రావు, మొకేడి మల్లేశం, మొకేడి చిన్న మల్లేశం, మొకేడి మధు, ఎంద్రాల రాజయ్య, ఎంద్రాల శ్రీనివాస్, కందారపు రాములు, కందారపు రాజిరెడ్డి, గుండెకర్ల రాములు, గుండెకర్ల పెద్ద నాగేశం, గొజ్జిగారి గంగయ్య, గొజ్జిగారి సంజీవ్, లొల్లటి రఘుపతి, లొల్లటి పెద్ద రాములు, లొల్లటి చిన్న రాములు, లొల్లటి సత్తయ్య, వడిజె నర్సింగం, గుండెకర్ల రజినీకాంత్, వర్రెలి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా రంగురంగుల ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు

**- సర్పంచ్ ఏనుగుల కనకయ్య**

**సూర్య బోయినపల్లి**



మండలం విలాసాగర్ హైస్కూల్లో సర్పంచ్ ఏనుగుల కనకయ్య ఆధ్వర్యంలో అల్ఫోర్స్ ఆదినేత నరేందర్ రెడ్డి సహకారంతో ముగ్గుల పోటీలు ఘనాంగ నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ఉత్సాహంగా రంగురంగుల ముగ్గులను తెలుగు సంస్కృతి ఉట్టి పడేలా ముగ్గులు వేశారు.దాదాపు 50 మంది మహిళలు పాల్గొని ముగ్గులను వేశారు.ఇందులో ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు.సర్పంచ్ ఏనుగుల కనుకయ్య ను ఉపసర్పంచ్ సుజాత ను పలువురు సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు .ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాల బలోపేతానికి గ్రామ ప్రజలు సహకరించి విద్యార్థుల సంఖ్య పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రావణ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశం, సుంక పాక చక్రవర్తి, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు, మహిళలు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.




## చైనీస్ మాంజాపై అవగాహన

**సూర్య సిరిసిల్ల టౌన్**



చైనీస్ మాంజా వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి.శ్రీహరి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైనీస్ మాంజా,ఇతర సింథటిక్ ధారాల వల్ల మనుషులకు, పక్షలకు గాయాలై మరణిస్తున్నాయని అందువలన చైనీస్ మాంజ, సింథటిక్ దారాలు వాడకూడదని, వాటిని వాడకం అమ్మకం చేసిన పర్యావరణ పరిరక్షణ చట్టం కింద తీవ్రమైన నేరం కాబట్టి ప్రభుత్వం నిషేధించిన చైనీస్ సింథటిక్ దారాలు వినియోగించకుండా సాధారణ నూలు దారంతో గాలిపటాలని ఎగరవేసి సంక్రాంతి పండుగ జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో చైనీస్ మాంజ, సింథటిక్ దారాలు వినియోగించమని,నూలు దారంతోనే గాలిపటాలు ఎగురవేస్తామని ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో సెటా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి న్యాయవాది ఆడెపు వేణు,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎస్.శ్రవణ్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు నాగుల భాగ్యరేఖ, ఉపాధ్యాయులు,ఫారెస్ట్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



## రమాదేవి ఇంటిని సందర్శించిన హైకోర్టు రిటైర్డ్ జడ్జి

**సూర్య రామడుగు**



కరీంనగర్ నగరం లోని వావిలాల పల్లి గుండ్ల హనుమాన్ ఆలయం పక్కన రమాదేవి ఇంటి వద్ద జరి గిన పేలుళ్ల సంఘటనపై ఇంటిపై ఆక్రమణ అక్రమ నిర్మాణాలు కూల్చివేతలు ఇంటిపై దాడి సంఘటనాలన్నింటిపై పోలీసు రెవెన్యూ మునిసిపల్‌తో పాటు అటవీ శాఖ అధికారులు నివేదికను బహిర్గతం చేయాలని భాధితురాలి కుటు ంబానికి న్యాయం అందించాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డ్ జడ్జ్ చంద్రకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన బాధితురాలి రమాదేవి కుటుంబాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆ కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని న్యాయం జరిగేంత వరకు వారి పక్షన ఉండిసహాయ సహకారాలు అంది స్తామని బాధితులకు చట్టరీత్య తగు న్యాయం చేయాలని రిటైర్డ్ హై కోర్టు జడ్జికోరారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు రఘువీర్ సతీష్ రమేష్ తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గుర్రాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**- క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ సంటి గంగారాం**

**సూర్య గంభీరావుపేట**



పీఆర్‌టీయూ టీఎస్ 2026వ సంవత్సరం క్యాలెండర్‌ను మండల విద్యాధికారి సంటి గంగారాం మంగళవారం ఆవిష్కరిం చారు. మండల వనరుల కేంద్ర కార్యాలయంలో పీఆర్‌టీయూ నాయ కులు మండల విద్యాధికారితో కలిసి క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మర్గల రాజేష్ మాట్లాడుతూ.. పెండింగ్ లో ఉన్న డిఏ లను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని,2024 నవంబర్లో సర్వే చేసిన ఎనిమరేటర్లకు సూపర్వైజర్లకు రెమినరేషన్ చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మనారాయణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నాల బాల్రెడ్డి పంతుల వారి శంకర్ గెజిటెడ్ హెడ్మాస్టర్ మనోహర్ రెడ్డి రామ్ రెడ్డి ఆనందరావు లక్ష్మణ చారి పరుశరాములు రాజు శంకర్ బాబు సాయికుమార్ చరణ్ తోట్ల కుమార్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- సీనియర్ సివిల్ జడ్జ్ లక్ష్మణాచారి**

**సూర్య కోనరావుపేట**




విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నీరజ, సీనియర్ సివిల్ జడ్జ్ లక్ష్మణాచారి ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చట్టాలు, బాలల హక్కుల రక్షణ, బాల్యవివాహాలు, బాలల పర్యవేక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం గాలిపటాలను ఉపయోగించే చైనా మాంజా పై నిషేధం విధించిందని కాటన్ దారాలు మాత్రమే వాడాలని సూచించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో రహదారి భద్రత కార్యాచరణ 2026 పై రూపొందించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని హెల్మెట్,సీట్ బెల్ట్, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యుడు చింతోజి భాస్కర్, న్యాయవాదులు ఆడెపు వేణు, గుర్రం ఆంజనేయులు, కుంట శ్రీనివాస్, తౌటు మధు, స్కూల్ హెచ్ఎంలు ఆడెపు రాజేశం, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా బోలగం ఫనికిషోర్

**సూర్య సిరిసిల్ల టౌన్**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ తెలంగాణలో జరిగిన 44వ రాష్ట్ర మహా సభలో ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా బోలగం ఫనికిషోర్‌ను రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రావుల కృష్ణ నియమించారు.బోలగం ఫనికిషోర్ గతంలో ముస్తాబాద్ నగర కార్యదర్శి,సిరిసిల్ల జిల్లా ఎస్ఎఫ్‌డి కన్వీనర్ గాను విద్యారంగా సమస్యలపై ఉద్యమలు చేశాడు.ఈ సందర్భంగా ఫనికిషోర్‌కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఫనికిషోర్ మాట్లాడుతూ తనపైన నమ్మకంతో తనని నియమించిన పెద్దలకు ధన్యవాదములు తెలుపుతూ విద్యార్థులందరిని జాతీయ భావం వైపు నడిపిస్తానని విద్యారంగా సమస్యలతో పాటుగా స్థానిక సమస్యలపైన పోరాటం చేస్తానని తెలిపారు.

## గంజాయి విక్రేతల అరెస్ట్

**- రిమాండ్‌కు తరలింపు**

**సూర్య కోనరావుపేట**




గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు యువకులను పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం కోనరావుపేట పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. కోనరావుపేట మండలం కొలనూరు గ్రామ శివారులో చెరువు కట్ట వద్ద గంజాయి అమ్ముతున్నారని సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు చేపట్టగా మండలంలోని భూక్యారెడ్డి తండాకు చెందిన మాలోతు వంశీ, కరీంనగర్‌కు చెందిన బానోతు ఆనంద్ నాయక్, తమ్ముడి పృధ్విరాజులు ముగ్గురు యువకులు పోలీసులను చూసి కొలనూరు చెరువు కట్ట నుండి తప్పించుకొనుటకు ప్రయత్నించగా పోలీస్ సిబ్బంది చాకచక్యంగా వారిని పట్టుకుని  తనిఖీ చేయగా వారి వద్ద 50 గ్రాముల గంజాయి లభించిందన్నారు. ఈ మేరకు నిందితుల వద్ద నుండి గంజాయితో పాటు ఒక బైక్,2 సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. గంజాయి నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై ప్రశాంత్ రెడ్డి, కానిస్టేబుల్స్ విశాల్, నాగరాజు, తిరుపతిలను సీఐ అభినందించారు. గంజాయి అక్రమ రవాణాపై, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీ.హెచ్.సీ) ని ఇంచార్జి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆరోగ్య కేంద్రంలో ఓపీ రిజిస్టర్,ల్యాబ్, ఇమ్యూనైజేషన్ గది,ఇన్ పేషెంట్ గదులు, ఇతర గదులు, ఆవరణలో పరి శీలించారు.ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఏ.ఎన్.ఎం లతో మాట్లాడి క్షత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని,ఏ.ఎన్.సీ రిజిస్ట్రేషన్లు,గర్భిణీల ఆరోగ్య విషయాలపై దృష్టి సారించి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు.ఎన్.సీ.డీ స్క్రీనింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. దీని ద్వారా ముందుగానే వ్యాధి లక్షణాలను గుర్తించి, అవసరమైన చికిత్స అందించడానికి ఆస్కారం ఉంటుందని అన్నా రు. రిజిస్టర్‌లు అన్ని సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. ప్రసవాల సంఖ్యపై ఆరా తీశారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళ మృతి

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం మూలసాల గ్రామానికి చెందిన బెస్త రాగిణి (లక్ష్మ) (57) అనే మహిళ కాల్వ శ్రీరాంపూర్ లోని బంధువుల ఇంటికి వెళ్తూ పెద్దపల్లి మండలంలోని దావన్నపల్లి శివారులో ప్రమాద వశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు కుటుంబ సభ్యుల కథనంప్రకారం మూలసాలకు చెందిన లక్ష్మ కుటుంబ సమస్యలతో గత కొంతకాలంగా మానసిక పరిస్థితి బాగా లేనట్లుగా ప్రవర్తిస్తోందని ఈ క్రమంలోనే కాల్వశ్రీరాంపూర్ మండలం కూనారంలో ఉన్న కూతురుతో పాటు బంధువుల ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుంచి బయలు దేరి ఇలా బావిలో పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి భర్త కొమురయ్యతో పాటు ఇద్దరు కూతుర్లు, ఒక కొడుకు సంతానం కాగా ఇద్దరు కూతుర్ల పెళ్లిలు చేయగా కొడుకు వివాహం కావాల్సి ఉంది. కుటుంబ సమస్యలతో బాధపడుతు మానసికంగా మదనపడుతుందని అందిన ఫిర్యాదుమేరకు పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మల్లేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## యువకునీపై కేసు నమోదు

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల  మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన యువకుడు అదే గ్రామానికి చెందిన యువతిని ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేయడంతో యువతి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై సందీప్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**- ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు**

**- తహసిల్దార్ మారుతి రెడ్డి**

**సూర్య గంభీరావుపేట**

ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను మంగళవారం తహసిల్దార్ మారుతీ రెడ్డి పట్టుకున్నారు. గంభీరావుపేట మండలంలోని మానేరు వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఉదయం 7గంటలకు ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను తహసిల్దార్ మారుతీ రెడ్డి ఆర్ఐ సత్యనారాయణ పట్టుకొని సీజ్ చేశారు.

## అమ్మకు అక్షర మాల కార్యక్రమం నిర్వహణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

స్వయం సహాయక మహిళా సంఘం సభ్యులకు చదవ డం, వ్రాయడం నేర్చుకొనుటకు రూపొందించిన "అమ్మకు అక్షర మాల" కార్యక్రమం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం జగిత్యాల పట్టణములో నిర్వహించడం జరిగింది. కార్యక్రమములో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్ పాల్గొని మాట్లాడుతూ మహిళా సంఘము సభ్యులందరు తప్పనిసరిగా వ్రాయడం, చదువడం నేర్చుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్, డి ఎం సి సునీత,టీఎంసీ రజిత,సి వోలు రాధా గంగారాని శరణ్య సి ఆర్ పిలు మాధవి లత స్రవంతి జగిత్యాల పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షరాలు నాగలక్ష్మ, పట్టణంలోని మహిళా సమాఖ్యల ప్రతినిధులు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాశన, అక్షరాభ్యాసం

**సూర్య మల్లాపూర్**

మండలంలోని కుస్తాపూర్ గ్రామం లో అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జెల్ల రాజేశ్వర్ మాట్లాడుతూ.. చిన్నారుల ఆరోగ్యక రమైన ఎదుగుదలకు అంగన్‌వాడీ కేంద్రంలో అందిస్తున్న పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సలహా సూచనలు పాటించాలని అన్నారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

**సూర్య సిరిసిల్ల టౌన్**



రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మన్  ఆదేశానుసారం సిరిసిల్లలో రోడ్డు ప్రమాదాల నివారణ,వాహనదారులు తీసుకోవలసిన జాగ్రత్తలు అనే అంశంపై వ్యాసరచన, రోడ్డు రవాణా ప్రమాదాలు అనే అంశంపై క్విజ్ పోటీలను నిర్వహించారు. ఇందులో పలు ప్రైవేట్ పాఠశాల లు పాల్గొన్నాయి.ఇందులో గెలుపొందిన పాఠశాలల విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులుగా నిర్ణంచడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జడ్జిలుగా రిటైర్డ్ అధ్యాపకులు మద్దికుంట లక్ష్మణ్,పిల్లి ధర్మయ్య, అధ్యాపకులు సిహెచ్ వెంకటేరమణ బి.వేణుగోపాల్ రావు జడ్జిలుగా వ్యవహరించారు.ముఖ్య అతిథులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ మెంబర్ సంగీతం శ్రీనాథ్,జిల్లా రవాణా శాఖ అధికారులు సహాయక మోటార్ వాహనముల తనిఖీ అధికారులు బేతి రజని, పృథ్వీరాజ్ వర్మలు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది,కానిస్టేబుళ్లు సౌమ్య, రమ్య,ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## ఇసుక దందాపై పోలీసుల పంజా

**- ట్రాక్టర్ స్వాధీనం**

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండల పరిధిలో అక్రమ ఇసుక తరలింపుపై పోలీసులు ఉక్కుపాదం మోపారు.మూల వాగు ప్రాంతంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న వట్టిమల్ల గ్రామానికి చెందిన ఇస్లావత్ విజయ్ (21)ను పోలీసులు పట్టుకున్నారు.కోనరావుపేట ఎస్ఐ కే. ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో జాన్ డీర్ ట్రాక్టర్, ట్రాలీతో పాటు అక్రమ ఇసుకను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

## విద్యుత్ సమస్యలను ప్రజాబాటలో పరిశీలన

**- మంథని ఏడీఈ వంగల వెంకట్**

**సూర్య సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం సిద్ధిపల్లె గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం  నిర్వహించిన విద్యుత్ ప్రజా బాట కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.  మంథని ఏడీఈ వంగల వెంకట్, కమాన్పూర్ ఏ.ఇ ఎన్.అశోక్, సిబ్బంది పాల్గొని గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామస్థుల నుంచి విద్యుత్ సరఫరా, లైన్ సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్ సంబంధిత అంశాలపై ఫిర్యాదులు స్వీకరించి, వాటిని సత్వరమే పరిష్కరించారు. అధికారుల తక్షణ స్పందనతో సమస్యలు పరిష్కారమవ్వడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అధికారులను ప్రశంసించారు.

## జేఎన్టీయూ కళాశాలలో వర్క్‌షాప్

**- జేఎన్టీయూసిఈజే-ఐబియం స్కిల్స్ బిల్డ్‌తో అవగాహన ఒప్పందం**

**సూర్య కొడిమ్యల**



మండలం నాచుపల్లి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు జగిత్యాల (యూసిఈజే)లో మంగళవారంఎంపవరింగ్ ఇండియాస్ యూత్ ఫర్ ఎ డిజిటల్ ఫ్యూచరు కార్యక్రమంపై అవగాహన వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.నర్సింహ మాట్లాడుతూ “ఎంపవరింగ్ ఇండియాస్ యూత్ ఫర్ ఎ డిజిటల్ ఫ్యూచరుకార్యక్రమం విద్యార్థుల్ల రీర్ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని నాస్కామ్ మరియు ఐబిఎం స్కిల్స్‌బిల్డ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమం అమలుకు సంబంధించి కళాశాల నాస్కామ్‌ఉఐబిఎం స్కిల్స్‌బిల్డ్ సంస్థలతో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకున్నట్లు తెలిపారు.ఈ ఎంఓయూ ద్వారా విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఎమర్జింగ్ టెక్నాలజీలు,అడ్వాన్స్ ప్రోగ్రామింగ్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలలో శిక్షణ అందించనున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమం శ్రీనివాస్ గౌడ్ సహకారంతో నిర్వహించబడిందని తెలిపారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. శ్రీనివాస్,ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా.బి.సతీష్ కుమార్,వి.డి.ముడిమెల,సతీష్ రావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.